ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

ఆదివారం 15, నవంబర్ 2026 16 పేజీలు



కొత్తగూడెం, ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో మరో కీలక అధ్యాయం మొదలుకానుంది. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలన్న ఏళ్లనాటి కల సాకారమయ్యే దిశగా అడుగులు పడుతున్నాయి. కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ సమీపంలో సుమారు 667 ఎకరాల విస్తీర్ణంలో విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర విమానయాన శాఖ నుంచి సానుకూల నిర్ణయం వెలువడినట్లు సమాచారం. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలి సింది. దీంతో జిల్లాలో విమానాశ్రయ నిర్మాణానికి మార్గం సుగమమైంది.

2వ పేజీలో...

కొత్తగూడెం గగనతలానికి గ్రీన్ సిగ్నల్!

సుజాతనగర్‌లో 667 ఎకరాల్లో విమానాశ్రయానికి కేంద్రం ఆమోదం?

ఆరు ప్రాంతాల్లో సర్వేలు.. తుది ఎంపికగా సుజాతనగర్

ఏళ్లనాటి జిల్లా ప్రజల కల సాకారం దిశగా కీలక అడుగు

ఆరు ప్రాంతాల్లో సర్వేలు.. సుజాతనగర్‌కు ప్రాధాన్యం

విమానాశ్రయ ఏర్పాటుకు అనువైన ప్రాంతం ఎంపిక కోసం జిల్లాలోని పెనగడప, పాల్వంచ దమ్మపేట, చాపరాలపల్లి, దుమ్ముగూడెం, సుజాతనగర్, సీతంపేట ప్రాంతాల్లో అధికారులు వివిధ దశల్లో సర్వేలు నిర్వహించారు. భూమి లభ్యత, రన్‌వే నిర్మాణానికి అనుకూలత, భౌగోళిక పరిస్థితులు, ఎత్తు పరిమితులు, అటవీ ప్రాంతాలు, వరద ముప్పు తదితర అంశాలను పరిశీలించారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం సుజాతనగర్ ప్రాంతం విమానాశ్రయ నిర్మాణానికి అనువుగా ఉన్నట్లు తేల్చినట్లు సమాచారం.

రవాణా సౌకర్యాలకు అనుకూలం

ప్రతిపాదిత విమానాశ్రయ ప్రాంతం నుంచి ప్రధాన రహదారి 3.4 కిలోమీటర్లు, కొత్తగూడెం రైల్వే స్టేషన్ 5.7 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. భద్రాచలం 35.4 కిలోమీటర్లు, సింగరేణి ప్రాంతం 32.3 కిలోమీటర్ల దూరంలో ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. సమీపంలోని అభయారణ్యం సైతం 7.4 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు సర్వే నివేదికల్లో పేర్కొన్నారు.

వరదల ముప్పుపైనా పరిశీలన

భద్రాద్రి ప్రాంతంలో గతంలో సంభవించిన భారీ వరదలను కూడా అధికారులు పరిశీలనలోకి తీసుకున్నారు.

1986లో సంభవించిన తీవ్ర వరదల ప్రభావిత ప్రాంతానికి 23.1 కిలోమీటర్లు, 2022లో వచ్చిన భారీ వరదల ప్రభావిత ప్రాంతానికి 25.5 కిలోమీటర్ల దూరంలో ప్రతిపాదిత విమానాశ్రయ ప్రాంతం ఉన్నట్లు నివేదికల్లో పేర్కొన్నారు.

2వ పేజీలో...



లారీ రూపంలో మృత్యువు

దంపతుల ప్రయాణంలో తీరని విషాదం!

భర్త మృతి, భార్య మృత్యువుతో పోరాటం

ఇల్లందు, నవంబర్,14 ప్రభాతవార్త : కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలవాల్సిన దంపతుల జీవిత ప్రయాణం రోడ్డు ప్రమాదంతో విషాదాంతమైంది. స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్న దంపతులను ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో భర్త ప్రాణాలు కోల్పోగా, భార్య మృత్యువుతో పోరాడుతోంది. ఈ హృదయ విదారక ఘటన టేకులపల్లి మండల పరిధిలోని ఆరో మైలు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది.

లక్ష్మీదేవిపల్లి మండలం పునుగుడుచిలక నుంచి బయ్యారం మండలం నర్సాపురం

చేయూత పింఛనులతో పేదలకు ఆత్మగౌరవం

రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో నూతన చేయూత పింఛనులు, స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసిన మంత్రి

ఖమ్మం కలెక్టరేట్ నవంబర్ 14: (ప్రభాతవార్త) చేయూత పింఛనులతో పేదల జీవితాలకు ఆత్మగౌరవం కలుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో లబ్ధిదారులకు నూతన చేయూత పింఛనులు, స్మార్ట్ రేషన్ కార్డులు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,



చేయూత పింఛనులతో పేదలకు ఆత్మగౌరవం

మొదటి పేజీ తరువాయి..

పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల కోసం వస్తున్న అనేక దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే ముఖ్యమంత్రి ఆదే శాల మేరకు అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వ హించారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 40 నుండి 44 లక్షల మందికి పెన్షన్లు అందు తుండగా, నేడు కొత్తగా మరో 4.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయడం ద్వారా మొత్తం లబ్ధిదారుల సంఖ్య 45 లక్షలకు చేరిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం రూ. 200 నుండి రూ. 500 మాత్రమే పెన్షన్ ఇస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, తలసేమియా బాధితులకు నెలకు రూ. 2,016, దివ్యాంగులకు రూ. 4,016 అందిస్తోందని అన్నారు.!!కొంటర్ల వద్ద ఎటువంటి తొక్కిసలాట లేకుండా అధికా రుల పర్యవేక్షణలో మంజూరు పత్రాలు తీసుకో వాలని, వచ్చే నెల 1వ తారీఖు నుండి పెన్షన్ డబ్బులు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి తెలిపారు.!!

ఇటీవల మంజూరైన 3,500 ఇళ్లలో, కలెక్టర్, కమిషనర్ల విచారణ ద్వారా గుడిసెల్లో నివసించే నిరుపేదలందరికీ ఇళ్లు కేటాయించామని, మిగిలిన అర్హుల కోసం త్వరలోనే నియోజ కవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లు రానున్నాయని మంత్రి అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 6 లక్షల కుటుంబాలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత బియ్యం, చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు.!!

ఖమ్మం పట్టణంలో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి, నూతన మార్కెట్, వెలుగుమట్లలో పేదల ఇళ్లు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ వంటి భారీ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అతి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.!! మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వెడల్పు చేసిన రోడ్లు, ఇల్లెందు రోడ్డు వంటి ప్రధాన రహదారులపై నిర్మించిన ఫుట్‌పాత్‌లను ఆక్రమణలకు గురికాకుండా మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కన్సా బజార్, చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు తరహాలో మిగిలిన రహదారుల వెడల్పుకు ప్రజలను ఒప్పించి సహకరించాలని, తద్వారా వ్యాపారస్తులకు, ప్రజానీకానికి మేలు జరుగుతుందని అన్నారు.!!

కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించి వారి ఆశీర్వాదం తీసుకోవాలని, డ్రైనేజీల నిర్మాణం, కాలనీల పరిశుభ్రతపై దృష్టి సారించి ఖమ్మం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు సుమారు లక్షా 70 వేల మందికి వివిధ రకాల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత మూడు నాలుగు సంవత్సరాల తర్వాత ఇంత పెద్ద ఎత్తున కొత్త పెన్షన్లను మంజూరు చేయడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే 25 వేల మంది పెన్షన్ పొందుతుండగా, తాజాగా మరో 3 వేల 244 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి అర్హత పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగా ఒక గ్రామానికి లేదా ప్రాంతానికి ఇన్ని మాత్రమే అని ఎలాంటి పరిమితులు విధించకుండా, దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.

ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల్లో 30 నుండి 40 శాతం పెన్షన్ల కోసమే వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరిస్తు న్నామని తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వారిలో ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామి భర్త మరణిస్తే భార్యకు, భార్య మరణిస్తే భర్తకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆటోమేటిక్‌గా వారి పేరు మీదకు పెన్షన్ బదిలీ అయ్యే విధానాన్ని తీసుకువచ్చినట్లు కలెక్టర్ అన్నారు. పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రూ. 500 600, ఆంధ్రప్రదేశ్‌లతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మొత్తంలో పెన్షన్ అందిస్తు న్నామని, ఇది పేదల మందులు, చిన్నచిన్న అవసరాలకు ఎంతో భరోసానిస్తుందని అన్నారు. ఇంకా అర్హత ఉండి జాబితాలో పేరు రాని వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పిస్తే విచారణ జరిపి తదుపరి విడతలో కచ్చితంగా పెన్షన్ మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మ ద్ ఖాదర్ బాబా, డిఆర్డిఓ కె. శ్రీరామ్, జిల్లా పౌరస రఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో క్రీడా దినోత్సవం

క్రీడా జెండాను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించిన ఐఎఫ్ఎస్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్



పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 14:

పాల్వంచ పట్టణంలోని నవభారత్ పబ్లిక్ స్కూల్‌లో 47వ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.కె. ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎఫ్ఎస్ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఎంఈఓ శ్రీరామ్ మూర్తి హాజరయ్యారు. తొలుత ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం రంగురంగుల బెలూన్లను గాలిలోకి వదులుతూ క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ విద్యార్థులతో పాటు పాఠశాలలోని నాలుగు హౌస్‌ల విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల కవాతు, క్రీడా ప్రదర్శనలు పాఠశాల ప్రాంగణంలో సందడి నింపాయి. ఈ సందర్భంగా 2025-26 విద్యా సంవత్సరంలో విద్యార్థులు విద్యా, క్రీడా రంగాల్లో సాధించిన విజయాలను ప్రిన్సిపాల్ ముఖ్య అతిథులకు వివరించారు. అనంతరం పయనీర్స్, వాయేజర్స్ హౌస్‌ల మధ్య కబడ్డీ పోటీలను ప్రారంభించారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యం

ముఖ్య అతిథి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయ పాలన, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. గెలుపోట ములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులు సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఎంఈఓ శ్రీరామ్ మూర్తిలను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.కె. ప్రసాద్, కరస్పాండెంట్ సుధాకర్, హెచ్ఎం జ్యోతి శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ ప్రశంసలు అందుకున్న డా. జి.వి.

ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 14(ప్రభాత వార్త)



ప్రజాసేవే లక్ష్యంగా, మానవతా విలువలే మార్గంగా సాగుతున్న డా. గోంగూర వెంకటేశ్వర్లు (డా. జి.వి.) సేవలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ప్రశంసలు లభించాయి. ఖమ్మం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా డా. జి.వి. హైదరాబాద్‌లోని రాజ్‌భవ న్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా శ్రీ కొల్లా రవీంద్ర ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో డా. జి.వి. అందిస్తున్న వైద్య సేవలు, చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజారోగ్యం కోసం చేస్తున్న కృషిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. నిస్వార్థంగా సమాజ సేవలో ఆయన చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు.

శ్రీ రక్ష హాస్పిటల్ అధినేతగా, వైద్య రంగంలోనూ, సామాజిక సేవా రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్న డా. జి.వి.కు గవర్నర్ నుంచి ప్రశంసలు లభించడం పట్ల ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి స్థాయి అధికారి దానకిశోర్, ఐఏఎస్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజాసేవలో మరో మైలురాయి.. మానవతా సేవకు గవర్నర్ అభినందన.. ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా డా. జి.వి. ప్రస్థానం కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.

ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



వార్షిక తనిఖీలలో భాగంగా ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులు, కేసుల వివరాలు, పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా సమన్వ యంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్ర మంలో రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐలు ముష్కరాజు, మురళి, సాగర్, సంజీవ్, డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

కొత్తగూడెం గగనతలానికి గ్రీన్ సిగ్నల్!

మొదటి పేజీ తరువాయి..

ఇక రాష్ట్ర ప్రభుత్వంపై బాధ్యత

కేంద్ర స్థాయిలో సానుకూలత వ్యక్తమైన నేపథ్యంలో తదుపరి భూసే కరణ, అవసరమైన అనుమతులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విమానయాన రంగంలో కొత్త గుర్తింపు పొందనుంది.

ఇప్పటికే రాష్ట్రంలో వరంగల్ మామునూరు, ఆదిలాబాద్ విమానా శ్రయాల అభివృద్ధి దిశగా చర్యలు కొనసాగుతుండగా, తాజాగా కొత్తగూ డెం విమానాశ్రయ ప్రతిపాదనకు సానుకూల పరిణామం చోటుచేసు కోవడం జిల్లావాసుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. విమానాశ్రయం అందుబాటు లోకి వస్తే పారిశ్రామిక రంగం, సింగరేణి, పర్యాటకం, వ్యాపార కార్యక లాపాలతో పాటు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు కూడా రవాణా పరంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. జిల్లాలో ఉపాధి అవకాశాలు, పెట్టుబడులకు కొత్త మార్గాలు తెరుచుకుం టాయని ప్రజలు ఆశిస్తున్నారు.

లారీ రూపంలో మృత్యువు.. దంపతుల ప్రయాణంలో తీరని విషాదం!

మొదటి పేజీ తరువాయి..

గ్రామానికి బైక్‌పై వెళ్తున్న జగన్ (45), ఆయన భార్య లలిత (38) ఆరో మైలు అటవీ ప్రాంతానికి చేరుకోగానే ఎదురుగా వచ్చిన లారీ వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జగన్ తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోగా, భార్య లలిత తీవ్ర గాయాలతో రోడ్డుపై అపస్మారక స్థితిలో పడిపోయింది.

ప్రమాద సమాచారం అందుకున్న టేకులపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది సునీతాదేవి, పైలట్ కె. వెంకటరామారావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. జగన్‌కు కుడివైపు తీవ్ర గాయాలు కాగా, లలిత తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమైంది. అంతేకాకుండా ఎడమ తొడ ఎముక విరిగిపోవడంతో ఆమె పరిస్థితి విషమంగా మారింది. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.

ప్రమాద స్థలంలో లభించిన మొబైల్ ఫోన్, పర్సును 108 సిబ్బంది టేకులపల్లి ఎస్సై తిరుపతికి అప్పగించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రమాదంపై విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు.

కలిసి సాగాల్సిన జీవిత ప్రయాణంలో ఒక్కసారిగా జరిగిన ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. భర్తను కోల్పోయి భార్య ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఘటన స్థానికులను కలచివేసింది.

అదృశ్యమైన బాలిక.. కుంటలో మృతదేహం

రాజ్య తండాలో విషాదం.. రాత్రంతా గాలింపు

ఇల్లందు,నవంబర్14, ప్రభాతవార్త:



అమ్మమ్మ, తాతయ్యతో కలిసి ఉంటున్న చిన్నారి అదృశ్యమై చివరకు ఇంటి వెనుక ఉన్న కుంటలో శవమై కనిపించడంతో మామిడిగుండాల పంచాయతీ పరిధిలోని రాజ్య తండాలో విషాదం నెలకొంది. శుక్రవారం వ్యవసాయ పనులకు వెళ్లిన అమ్మమ్మ, తాతయ్య సాయంత్రం ఇంటికి వచ్చేసరికి చిన్నారి కనిపించకపోవడంతో గ్రామస్తుల సహకారంతో రాత్రంతా గాలించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ సురేష్ ఆధ్వర్యంలో గాలింపు చేపట్టారు. అయినా ఆచూకీ లభించలేదు. శనివారం ఇంటి వెనుక ఉన్న కుంటలో చిన్నారి మృతదేహం లభ్యమైంది. వ్యవసాయ పనులకు వెళ్లిన అమ్మమ్మ, తాతయ్యల కోసం వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు కుంటలో పడి ఉంటుందని భావిస్తున్నారు. మృతదేహాన్ని ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మణుగూరులో చేతబడి నెపంతో ఇద్దరి హత్య

ఐదుగురు నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు: డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

మణుగూరు,ప్రభాతవార్త, నవంబర్ 14:



చేతబడి చేస్తున్నారనే అనుమానంతో ఇద్దరు వ్యక్తులను కర్రలతో కొట్టి చంపి, అటవీ ప్రాంతంలో పాతిపెట్టిన ఘటన మణుగూరు మండలంలో సంచలనం రేపింది. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి తెలిపారు. ఆయన శనివారం మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.

పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామానికి చెందిన ఎట్టి నందిని తండ్రి మడకం భీమయ్య (ఆళ్లపల్లి మండలం, బుసురాయి గ్రామం) వద్దకు మణుగూరు మండలం బుడుగుల గ్రామానికి చెందిన తమ బంధువు పద్దం రాంబాబు వచ్చాడు. తన ఇద్దరు ఆడపిల్లల అనారోగ్యం నయం చేసేందుకు పూజలు చేయించాలని భీమయ్యను బుడుగులకు తీసుకెళ్లాడు. పూజలు ముగిసిన తర్వాత రాంబాబు తన తండ్రి పద్దం మాసయ్యను భీమయ్యకు తోడుగా బుసురాయికి పంపించాడు. వీరిద్దరూ కలిసి తిరిగి వెళ్తుండగా, మార్గమధ్యంలో బుడుగుల గ్రామానికి చెందిన మాడివి కమలేష్, ఎట్టి గంగరాజు, మాడివి దేవయ్య, పొడియం కోసయ్య, మడివి దేవేందర్‌లు అడ్డగించారు. కమలేష్ వ్యవసాయ పొలంలోని పాక వద్ద వీరు మంత్రాలు చేస్తున్నారనే నెపంతో మాసయ్య, భీమయ్యలను కర్రలతో విచక్షణారహితంగా కొట్టి చంపారు. అనంతరం మృతదేహాలను బుడుగుల అటవీ ప్రాంతంలోని మల్లెపల్లితోగు చెక్ డ్యామ్ వద్ద పాతిపెట్టారు.

బాధితురాలు నందిని ఫిర్యాదు మేరకు మణుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నమ్మదగిన సమాచారం మేరకు ఈ నెల 13న మధ్యాహ్నం 1 గంట సమయంలో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరం అంగీకరించడంతో, హత్యకు, మృతదేహాలను పాతిపెట్టడానికి ఉపయోగించిన గడ్డపార, పార, గొడ్డలి, టార్చ్‌లైట్, రెండు కర్రలను పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

ప్రజలు మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని, అనారోగ్యానికి గురైతే ఆసుపత్రుల్లో చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు. మంత్రాలు, తంత్రాలు, చేతబడుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎస్సైలు నగేష్ కుమార్, రవూఫ్‌లు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి..

తల్లాడ సర్పంచ్ నాగేశ్వరరావు..

తల్లాడ, నవంబర్ 14 (ప్రభాత వార్త):



..సమాజంలో ప్రతిఒక్కరు బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇమ్మడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం తల్లాడ ప్రభుత్వ హైస్కూల్లో బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్యవివాహాల నివారణ, విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. తొలుత మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, విద్యార్థుల హక్కుల గురించి పోస్టర్లు ఆవిష్కరించి, పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గుట్కా, పాన్ పరాక్, గంజాయి తదితర చెడు అలవాట్లకు బానిస కావద్దని వెల్లడించారు. చెడు అలవాట్లకు లోను కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, సరికొండ శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు దగ్గుల కమలాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఏఎంసీ చైర్మన్‌కు ఘన సన్మానం...

సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవా ర్త



భారతదేశ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడు,భారతరత్న స్వర్గీయపండిట్జవహర్‌లాల్ నెహ్రూ గారి 137వ జయంతి వేడుకలను శనివారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ లాఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించడం జరిగింది.దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువలు, విద్యా రంగ పురోగతి, పారిశ్రామిక అభివృద్ధి కోసం నెహ్రూ చేసిన కృషినిఈసందర్భంగా నాయకులుస్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్‌కు ఘన సన్మానం! అనంతరం సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్‌గా నియమితులైనచల్లగుండ్ల నరసింహారావు నివట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చల్లగుండ్ల నరసింహారావు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అడుగుజాడల్లో నడుస్తూ పార్టీబలోపేతానికి, రైతుల శ్రేయస్సుకు నా వంతుకృషిచేస్తా నన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెహనా కమల్ పాషా , సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య డిసిసి కార్యదర్శి దామెరలో ఉండే రమేష్,కౌన్సిలర్లు బండారు శరత్, జగన్నాథం శీను, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మహమ్మద్ కమలపాషా, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

పెనుబల్లి నవంబర్ 14 ప్రభాతవార్త

:భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి బాలల ఉత్సాహపరుస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని అడవిమల్లెల ప్రాథమికొన్నత పాఠశాల నందు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మందడపు. లీలావతి, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు చార్యులు, పంచాయితీ కార్యదర్శి మహేష్, అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

డీహెచ్‌పిఎస్ వార్షికోత్సవాలను విజయవంతం చేయండి

సత్తుపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా పనిచేస్తున్న దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పిఎస్) 20వ రాష్ట్ర వార్షికోత్సవాలు ఈనెల 29, 30 తేదీలలో హైదరాబాద్ నగరంలో జరగనున్నాయి. ఈ సభలను విజయవంతం చేయాలని కోరుతూ కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో డీహెచ్‌పిఎస్ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యంగల ఆనందరావు, రాష్ట్ర సమితి సభ్యులు యామాల గోపాలరావు, తడకమల యోబు, జిల్లా సహాయ కార్యదర్శి వేము రాంబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యంగల ఆనందరావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నేరాలు-దారుణాలు



బైక్ అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఉట్లపల్లి బ్రిడ్జిపై ఉన్న భారీ గుంత కారణంగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో దానపు వీర్రాజు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. దానపు వీర్రాజు తన బైక్‌పై ఉట్లపల్లి బ్రిడ్జి మీదుగా ప్రయాణిస్తున్న క్రమంలో, బ్రిడ్జిపై ఉన్న లోతైన గుంతను గమనించకపోవడంతో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పింది. బైక్‌పైనుండి కిందపడిన వీర్రాజుకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు ప్రమాదాన్ని చూసిన స్థానికులు, ప్రయాణికులు తెలిపారు. బ్రిడ్జిపై ఏర్పడిన గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతోనే ఈ దుర్ఘటన జరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జిపై ఉన్న గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

భారత సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్/దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:



తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌లో ఆయన పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్ సమ్మిట్‌లో భాగంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు పాల్గొంటూ పలు కీలక అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సైతం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. సమ్మిట్‌లో నిర్వహిస్తున్న సమావేశాలు, చర్చా కార్యక్రమాల్లో పాల్గొంటూ వివిధ అంశాలపై జరుగుతున్న అభిప్రాయాల మార్పిడిని ఆయన పరిశీలించారు. రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న ఈ కార్యక్రమం వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది.

కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



తల్లాడ. నవంబర్. 14

తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బాలలంటే నెహ్రూకి ఎంతో ఇష్టమైన ప్రేమ ఉండేదని, అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ తల్లాడ మండల అధ్యక్షుడు కోడూరు రాము, అన్నారుగూడెం మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన



దుమ్ముగూడెం: ప్రభాత వార్త (నవంబర్ 14)

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో వెలసియున్న శ్రీ దాసా ఆంజనేయస్వామి వారి ఆలయంలో శనివారం అయ్యప్ప స్వామి నగర సంకీర్తన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అయ్యప్ప దీక్ష గురు స్వాములు పూదోట శీను జీరి సత్యనారాయణ రెడ్డి గోసుల వెంకటేశ్వరరావు పంపన పవన్ డింగి నాగేశ్వరరావు రెడ్డి కాకి భాస్కర్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో మండలంలోని అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి నగర సంకీర్తనలో పాల్గొని స్వామివారి ఊరేగింపు కార్యక్రమం గ్రామ పుర వీధుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఇంటింటా అయ్యప్ప స్వామి వారికి పూజలను నిర్వహించారు స్వామివారి ఊరేగింపు అయ్యప్పల శరణు ఘోష భక్తి పాటలు సకల దేవతల భజన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు అనంతరం అయ్యప్పస్వామి అభిషేక కార్యక్రమం కన్నుల పండుగలా నిర్వహించారు ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు, శివ, భవాని దీక్ష స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా సి ఐ వెంకటప్పయ్య ఎస్సై జగన్మోహన్ చారి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు

ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి



దుమ్ముగూడెం: ప్రభాతవార్త (నవంబర్ 14)

మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని శనివారం దుమ్ముగూడెం మండలంలో ఘనంగా నిర్వహించారు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు నిర్వహించారు ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం గ్రామసభలు నిర్వహించి బాలల సంరక్షణ పిల్లలకు పౌష్టికాహారం విద్య వైద్యం పాఠశాలలో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై బాల బాలికలు తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకున్నారు పిల్లలకు సరైన ఆటస్థలం ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు గ్రామసభల్లో చర్చించిన అంశాలపై సంబంధిత అధికారులకు తెలియజేయునన్నారు ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు ప్రజలు బాల బాలికలు పాల్గొన్నారు

బ్రిలియంట్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



సారపాక, ప్రభాతవార్త:

సారపాక లో బ్రిలియంట్ విద్యాసంస్థల్లో చైర్మన్ బిఎన్ఆర్ అధ్యక్షతన బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మండలస్థాయి ప్రతిభా పరీక్షలకు వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ ఉపసర్పంచ్ రమేష్ తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కార్తికేయ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లి దండ్రులు, పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



బూర్గంపహాడ్, ప్రభాతవార్త, నవంబర్ 14:

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్-2026లో పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఖినూతన ప్రపంచ నిర్మాణంఖి ప్రధాన ఇతివృత్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు సుమారు 70 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచ అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, ఆర్థిక అసమానతలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, కృత్రిమ మేధస్సు, వాతావరణ మార్పులు తదితర అంశాలపై చర్చలు జరిగాయి. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ విధానాలను పరిచయం చేసేందుకు భారత్ సమ్మిట్ చక్కటి వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు.

పుట్టినరోజు వేడుకలకు భిన్నమైన అర్థం..

ఆదివాసీ చిన్నారుల మధ్య ఆనందాల వేడుక!



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:

పుట్టినరోజు వేడుకలను హంగులు, ఆర్భాటాల మధ్య జరుపుకోవడం కంటే అభాగ్యులైన చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే అసలైన ఆనందమని చాటి చెప్పిందో చిన్నారి. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాచలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కర్ర అనిల్ రెడ్డి కుమార్తె గీతిక రెడ్డి తన పుట్టినరోజును ఆదివాసీ చిన్నారుల మధ్య జరుపుకొని మానవత్వాన్ని చాటుకుంది. చర్ల మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన కొండివాయిలో శనివారం చిన్నారులకు పండ్లు, మిఠాయిలు, ఆటవస్తువులను పంపిణీ చేసింది. అటవీ ప్రాంతంలో నివసించే గిరిజన బాలబాలికలతో కొద్దిసేపు సరదాగా గడుపుతూ వారి ఆనందంలో భాగస్వామ్యమైంది. గీతిక మాట్లాడుతూ మారుమూల గ్రామాల చిన్నారులతో పుట్టినరోజు జరుపుకోవడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపింది. ప్రతి చిన్నారికి బాల్యం మధురానుభూతిగా మిగలాలని, బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొంది. చిన్నారుల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులే తన పుట్టినరోజుకు అసలైన కానుకగా నిలిచాయని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. గ్రామ పెద్దలు రాజేష్, భరత్, ముఖేష్, ఆదివాసీ గ్రామస్థులు పాల్గొన్నారు.

నిమిషాలతో పోరాడి.. యువతి ప్రాణాలు కాపాడిన వైద్యులు

మణుగూరు, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయంతో మెరుగైన వైద్యం

భద్రాచలం, ప్రభాతవార్త:



పక్షవాతం రూపంలో మృత్యువు ముంచుకొస్తున్న వేళ ప్రభుత్వ వైద్యులు సమయస్ఫూర్తితో స్పందించి ఓ యువతికి కొత్త జీవితంపై ఆశలు కల్పించారు. మణుగూరుకు చెందిన రాజని (29) ఉదయం అకస్మాత్తుగా పక్షవాతానికి గురై కుడిచేయి, కాలు చచ్చుబడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. వెంటనే మణుగూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరిస్థితిని గుర్తించి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ సీటీ స్కాన్ నిర్వహించి రక్తస్రావం లేదని నిర్ధారించిన వైద్యులు గోల్డెన్ అవర్‌లోనే అత్యాధునిక టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్ అందించారు. దీంతో చచ్చుబడిన చేయి, కాలి కదలికలు గణనీయంగా మెరుగుపడి కండరాల శక్తి 0/5 నుంచి 4+/5 స్థాయికి చేరింది. సుమారు రూ.45 వేల విలువైన ఇంజెక్షన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించడం విశేషం. రెండు ఆసుపత్రుల వైద్యుల సమన్వయం, సిబ్బంది అంకితభావం ఓ యువతి జీవితంలో వెలుగులు నింపాయి. ఈ ఘటనపై డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవిబాబు వైద్య బృందాలను అభినందించారు. పక్షవాతం లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు.

ఇరవెండిలో ఘనంగా పిల్లల గ్రామ సభ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇరవెండి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుండి బాబురావు అధ్యక్షతన శనివారం పిల్లల ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో పలువురు విద్యార్థులచే మాట్లాడించారు. తొలుత ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని కుమారి ప్రసన్నలక్ష్మి పిల్లల తరఫున మాట్లాడుతూ పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం మెరుగుపరచాలని, వీధి దీపాలు, ఆటస్థలం, చిన్న గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాలకు వెళ్లే సమయంలో కోతుల బెడదతో విద్యార్థులుఇబ్బందులు పడుతున్నారని, వాటిని పట్టించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాల్యవివాహాలను అరికట్టి ప్రతి బాలిక చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ చిన్న వయసులో పెళ్లి వద్దు.. చదువే ముద్దు అని పిలుపునిచ్చారు. దీనిపై సర్పంచ్ గుండి బాబురావు, ఉపసర్పంచ్ రామారావు స్పందిస్తూ పిల్లలు ప్రస్తావించిన సమస్యలను గ్రామసభ తీర్మానాల్లో పొందుపరిచి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతకు గ్రామపంచాయతీ అండగా ఉంటుందని తెలిపారు. ధైర్యంగా పిల్లల సమస్యలను సభ ముందుంచిన ప్రసన్నలక్ష్మిని అభినందించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి స్పందన సభలో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణ, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బాలలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

జాతీయ మహాసభల్లో ప్రతినిధిగా వంశీకృష్ణ ఎంపిక

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (నవంబర్ 14)

నల్గొండ లో జరిగే ఏఐకేఎస్ జాతీయ 36వ మహాసభలకు ప్రతినిధిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుమ్ముగూడెం మండలానికి చెందిన యలమంచి వంశీకృష్ణ ఎంపికయ్యారు ఈ నెల 15వ తారీకు నుండి 18 వ తారీకు వరకు మూడు రోజులపాటు ఏఐకేఎస్ జాతీయ మహాసభలు జరగనున్నాయి దేశవ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులను ఎంపిక చేయగా అందులో దుమ్ముగూడెం మండలానికి చెందిన యలమంచి వంశీకృష్ణ ఒకరు ఈ మహాసభలో దేశవ్యాప్తంగా అనేక రైతు సంఘాల నుంచి రైతు నాయకులు ముఖ్య అతిథులుగా రానున్నారు ఈ మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మొత్తం ముగ్గురికి ప్రతినిధులుగా ఒకరికి పరిశీలకులుగా అవకాశం వచ్చింది ఏఐకేఎస్ జాతీయ మహాసభలకు రైతులు రైతు కార్మికులు తరలిరావాలని వంశీకృష్ణ పిలుపునిచ్చారు



స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో బాలల దినోత్సవం

పోటీలలో సృజనాత్మకతను చాటిన చిన్నారులు

ఖమ్మం నవంబర్ 14, ప్రభాత వార్త:

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం జాతీయ బాలల దినోత్సవం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్యలు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పిల్లలలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి నిర్వహించిన ఈ పోటీలలో చిన్నారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.

ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో చిన్నారులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు.





విద్యార్థులకు నిర్వహించిన ఆటలు పోటీలు, చెస్ పోటీలలో తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో చిన్నారులు పాల్గొని తమ ఆలోచనలకు పదును పెట్టారు. అనంతరం వివిధ పోటీలలో విజయం సాధించిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ నవంబర్ 14 బాలలందరికి గొప్ప పండుగ అని, విద్యార్థుల సృజనను వెలికి తీయడానికి బాలల దినోత్సవం దోహద పడుతుందని తెలిపారు. స్వతంత్ర్య భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, పిల్లలను గులాబీ పూలు లాగా భావించి వారి సున్నిత మనసులు వికసించేలా పిల్లల దినోత్సవం ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. మహనీయుల జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనపు సుకన్య ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



టీజీపీఎస్సీ శాఖాపరమైన పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు

పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలు - పోలీస్ కమిషనర్ సునీల్ దత్..

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాఖాపరమైన పరీక్షలు (డిపార్ట్మెంటల్ టెస్ట్స్ - నవంబర్ 2026) ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక ఆంక్షలు విధించారు.

ప్రజాశాంతి, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (BNSS) చట్టం 2023లోని సెక్షన్ 163 ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడాన్ని నిషేధించారు.

అలాగే పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఉన్న ఇంటర్నెట్ కేంద్రాలు, జిరాక్స్ కేంద్రాలు, స్టేషనరీ దుకాణాలు తదితరాలను మూసివేయాలని ఆదేశించారు.

ఈ ఆంక్షలు 14.11.2026 ఉదయం 8 గంటల నుంచి 23.11.2026 సాయంత్రం 7.30 గంటల వరకు పరీక్షా కేంద్రాల వద్ద అమల్లో ఉంటాయి. పరీక్షల నిర్వహణకు ఆటంకం కలిగించేలా వ్యవహరించినా, విధించిన ఆంక్షలను ఉల్లంఘించినా సంబంధిత వ్యక్తులపై బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, వ్యాపార సంస్థల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

ఆనందోత్సాహాలతో చిన్నారుల పిక్నిక్ వేడుకలు

చదువుతో పాటు ఆటపాటలు వినోదం ముఖ్యం

వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లావణ్య

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 14, ప్రభాత వార్త:

పుస్తకాల చదువుతో పాటు ఆట,పాటలు, వినోద కార్యక్రమాలు కూడా పిల్లల మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లావణ్య పేర్కొన్నారు. పిల్లల ఆనందమే తమ ఆనందమని అన్నారు. ఆహ్లాద భవిత వాతావరణం లో చిన్నారులకు పిక్నిక్ వేడుకలు ఎంతో ఉత్సాహాన్ని నింపు తాయని అన్నారు.

విద్యార్థులకు ఆనందోత్సాహాలతో పిక్నిక్

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లావణ్య విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పిక్నిక్‌ను ఏర్పాటు చేశారు.



విద్యార్థులు తమ స్నేహితులతో కలిసి ఆనందంగా గడుపుతూ, మధురమైన జ్ఞాపకా లను సొంతం చేసుకున్నారు. ఈ పిక్నిక్ లో విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో వికాస స్కూల్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జీవనశైలి మార్పులే షుగర్ వ్యాధి కారణం

సీనియర్ వైద్య నిపుణులు డా ఎ వి గిరిసింహారావు

ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 14(ప్రభాత వార్త)

పెరిగిన మానసిక ఒత్తిడి,నిద్రలేమి ,శారీరక స్తబ్ధత మారిన ఆహారపు అలవాట్లు షుగర్ వ్యాధి పెరగటానికి కారణమని ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ ఏవీ గిరిసింహారావు తెలిపారు. శనివారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నగరంలోని స్థానిక ట్యాంక్ బండ్ వద్ద వరర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ,సానుకూల మానసిక దృక్పథంతో దీర్ఘకాల వ్యాధులైన షుగరు బిపి కొలెస్ట్రాల్ అధిక బరువు థైరాయిడ్ లాంటి రుగ్మతులను అరికట్టవచ్చని అన్నారు.షుగర్ పేషంట్ షుగర్ పరీక్షలు మాత్రమే కాకుండా నిర్ణీత వ్యవధిలో కొలెస్ట్రాల్ క్రియాటిన్ ఈసీజీ



లాంటివి కూడా చేయించుకోవడం ముఖ్యమని తెలిపారు.షుగర్ నియంత్రణలో లేకపోతే రెటినోపతి, న్యూరోపతీ, నెఫ్రోపతి, లాంటి సమస్యలు వస్తాయని అన్నారు.ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని లకారం ట్యాంకు బండి పైన ఉదయం నడక సాధకులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు.తాము రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు.నడక సాధకులు మరియు లకారం వాకర్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాసరావు తదితరులతో కలిసి డయాబెటిక్ వాకతాన్ నిర్వహించారు ,దాదాపు 100 మందికి ఉచిత షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించారు

మల్లెమడుగు పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం

ఖమ్మం అర్బన్, నవంబర్ 14(ప్రభాత వార్త)

పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగులో శనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో



విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వి. పల్లవి జిల్లా విద్యాశాఖ అధికారిగా పాత్రలు పోషించి ఆకట్టుకున్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అలివేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





స్టెమ్‌స్పార్క్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 14, ప్రభాత వార్త:

స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమ అని, అందుకే ఆయ నను చిన్నారులంతా ప్రేమగా చాచా నెహ్రూ అని పిలిచేవారని అన్నారు. పిల్లలే దేశానికి నిజమైన సంపద, భవిష్యత్తు అని, వారి విద్య, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసమే భారతదేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని నెహ్రూ నమ్మేవారని, సత్యం, శాంతి, కఠోర శ్రమ అనే ఆయన ఆశయాలను విద్యార్థులు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండా కృష్ణవేణి , ప్రిన్సిపల్ కె.సురేష్ పాల్గొన్నారు.

గీతాంజలిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 14, ప్రభాత వార్త:



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

తొలుత జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ టి. వి. అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ క్రమ శిక్షణతో, ఉత్తమ విలువలతో, ఉన్నత విద్యనభ్యసించి వారి తల్లిదండ్రుల ఆకాంక్షలకనుగుణంగా జీవితంలో ఉన్నతస్థానాన్ని పొందాలని కోరారు. అలాగే విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా, ఉన్నతంగా జీవించాలని కోరారు. ముఖ్యంగా మొబైల్ కు బానిసలు కావద్దని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలుపోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఫ్యాన్సీ డ్రస్, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హార్వెస్ట్ లో స్వయంపాలనా వేడుకలు

ఖమ్మం నవంబర్ 14, ప్రభాత వార్త:



నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ లో సెల్ఫ్ గవర్నమెంట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠాలు బోధించారు. తమకిష్టమైన సబ్జెక్టులలో కసరత్తు చేసి పిల్లలకు అద్భుతంగా బోధించారు.

ఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ నేడు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదిలో పాఠాలు బోధించడంలోని సాధకబాధకాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఏర్పడటం కేవలం స్వయం పాలనా దినోత్సవం రోజుమాత్రమేనని, నేర్చుకునే అవకాశాలను మెరుగుపరుచుకోవాలని, ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని జాగ్రత్తగా వినడం ద్వారా మాత్రమే విషయాల పట్ల అవగాహన మెరుగుపరుచుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హార్వెస్ట్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త,



నవంబర్ 14:సహకార వారోత్సవాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 73వ సహకార వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయం వద్ద ఆయన సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా రోజుకో అంశంపై రైతులకు సహకార రంగంపై అవగాహన కల్పించి, సహకార ఉద్యమ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈఓ జి. లక్ష్మీనారాయణ, మురళి, శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు చేయూత: కొత్వాత



పాల్వంచ టౌన్, ప్రభాతవార్త,

నవంబర్ :కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాల ద్వారా చేయూత అందుతోందని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాత పాల్వంచ 46వ డివిజన్‌లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ఆధ్వర్యంలో మహిళలకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కొత్వాల దంపతులు లబ్ధిదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎంపీల చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీకి లబ్ధిదారులు పాలాభిషేకం చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 4.50 లక్షల చేయూత పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పాల్వంచ పట్టణ, మండల పరిధిలో మొత్తం 1,387 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ దామెర్ల నరేష్, నాయకులు సయ్యద్ యాకూబ్, కఠారు చంద్రశేఖర్‌రావు, షేక్ ఖాజామియా, షేక్ కరీం, బొందిల శేషగిరి, మసనం శరత్, బూసి శ్రీను, యడ్ల ముత్యం, ధర్మరాజుల రమేష్, కే. లక్ష్మణ్, యాటా నాని, మురహరి నాగరాజు, కంభంపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ధన్బాద్‌లో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

రుద్రంపూర్, ప్రభాతవార్త, నవంబర్ 14:



గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ధన్బాద్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వీధులు, మురుగు కాలువల పరిసరాలు, నివాస ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని పనులను పర్యవేక్షించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారాన్ని బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి భూమిక, వార్డు సభ్యులు పద్మావతి, ఇస్లావత్ అరుణ, ఒర్సు నర్సి లత, కర్రి ఆపర్ణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ధన్బాద్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఉపసర్పంచ్ తెలిపారు.

సిబ్బంది బదిలీలను పునఃపరిశీలించాలి: ఏరియా ఉద్యోగుల సమస్యపై రజాక్ వినతి



రుద్రంపూర్, నవంబర్ 14 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా నుంచి సత్తుపల్లి ఏరియాకు క్లరికల్ సిబ్బంది, అధికారుల బదిలీ ప్రతిపాదనలను నిలిపివేయాలని ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కోరారు. ఈ మేరకు జీఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం కిరణ్ కుమార్‌ను జీఎం కార్యాలయ ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ సీహెచ్ సాగర్‌తో కలిసి కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో ఇప్పటికే క్లరికల్ సిబ్బంది, అధికారుల కొరత తీవ్రంగా ఉందని, అందుబాటులో ఉన్న సిబ్బందితోనే రోజువారీ పరిపాలనా విధులు నిర్వహించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మరింత మంది ఉద్యోగులను సత్తుపల్లి ఏరియాకు బదిలీ చేస్తే పరిపాలనా కార్యకలాపాలపై ప్రభావం పడటంతో పాటు మిగిలిన సిబ్బందిపై అదనపు పని భారం పడుతుందని పేర్కొన్నారు. ఉద్యోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బదిలీ ప్రతిపాదనలను పునఃపరిశీలించి నిలిపివేయాలని రజాక్ విజ్ఞప్తి చేశారు. దీనిపై కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బదిలీ ప్రక్రియను పునఃపరిశీలించేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



పాల్వంచ టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:

భారత తొలి ప్రధానమంత్రి, చాచా నెహ్రూగా ప్రసిద్ధి చెందిన జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భువన సుందర రెడ్డి, నూకల రంగారావు ఆధ్వర్యంలో సిద్ధార్థ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, కొత్వాల శ్రీనివాసరావు, బాలు నాయక్, చీకటి కార్తీక్, గద్దల రమేష్, సాదం రామకృష్ణతో పాటు పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సింగరేణి సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ దీక్షలు

18, 19 తేదీల్లో జీఎం కార్యాలయాల ఎదుట రిలే నిరాహార దీక్షలు

రుద్రంపూర్, ప్రభాతవార్త, నవంబర్ 14:

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18, 19 తేదీల్లో ఏరియా జీఎం కార్యాలయాల ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, జి. వీరస్వామి తెలిపారు. శనివారం కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించి 100 శాతం డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాలని, మెడికల్ ఫిట్ అయిన 200 మంది అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని, సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట జరిగే దీక్షల్లో కార్మికులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్.వి. రమణమూర్తి, జక్కుల గట్టయ్య, లక్ష్మీనారాయణ, చంద్రయ్య, మండల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 14:



భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విద్యార్థుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలలంటే ఎంతో ఇష్టపడే నెహ్రూను పిల్లలు ప్రేమగా ఖిచాచా నెహ్రూఖి అని పిలుచుకునేవారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని విశ్వసించిన ఆయన, వారి విద్య, ఆరోగ్యం, అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. బాలల హక్కులను కాపాడుతూ, వారికి నాణ్యమైన విద్య అందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సైతం సర్పంచుల అధ్యక్షతన బాలల దినోత్సవ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు కొర్సా రమేష్, బానోతు సుమలత, బోడా దుర్గా భీమారావు, సింధు, భూక్యా చంద్రబాబు, సంఘం లక్ష్మి కుమారి, బాదావత్ రాంబాబు, బానోతు కృష్ణ, భూక్యా ప్రసాద్, నవీన్ పలువురు సర్పంచులతో పాటు ఉపసర్పంచులు, గ్రామ కార్యదర్శులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 14:

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా సాంస్కృతిక పోటీలు, క్రీడల్లోనూ రాణించాలని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం కొత్తగూడెం పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో భద్రాద్రి ఫిలిం ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల టాలెంట్ షో2 డ్యాన్స్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలను కేవలం చదువుకే పరిమితం చేయకుండా వారిలోని అంతర్లీన ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. తగిన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే విద్యార్థులు అద్భుతాలు సృష్టించగలరన్నారు. ఎలాంటి బెరుకు లేకుండా చిన్నారులు అద్భుతంగా నృత్య ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయమన్నారు. కొత్తగూడెం కళాకారులు జిల్లా స్థాయితో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.టాలెంట్ షో2 పోటీలను చక్కగా నిర్వహించిన డ్యాన్స్ మాస్టర్ ప్రభురాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా తంబీ రాజ్, శ్యామల, గీత వ్యవహరించారు. కార్యక్రమంలో తాటిపల్లి శంకర్, పిడుగు శ్రీను, డాక్టర్ లక్ష్మీ, తెరాలా లక్ష్మీభద్రం, పుష్కల్, కమల, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళలను భావితరాలకు అందించే కృషి అభినందనీయం

ఘనంగా ప్రారంభమైన జాతీయ బాలోత్సవ్ పోటీలు హాజరై బహుమతులు అందజేసిన మంత్రి "తుమ్మల"

మధిర నవంబర్14 ప్రభాతవార్త



మన సంస్కృతి సాంప్రదాయాలను కలలను భావితరాలకు అందించేందుకు రామ భక్తి సీతయ్య కళాపరిషత్ ద్వారా జరుగుతున్న కృషి అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మధిర పట్టణంలోని శ్రీ కళ్యాణ



వెంకటేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో ప్రారంభమైన 28వ జాతీయ బాలోత్సవ్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కళా పరిషత్ అధ్యక్షులు జిల్లా రంగస్థలం కళాకారుల సంఘం అధ్యక్షులు కుటుంభాక శ్రీకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పిల్లలు చదువుతోపాటు క్రీడలు కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను ప్రదర్శించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఇలాంటి కళావేదికల ద్వారా భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను గుర్తించుకునే విధంగా బాలోత్సవ్ లను నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి వేదికలపై ప్రదర్శనలు ఇస్తున్న పిల్లలను చూసి తాతలు తల్లిదండ్రులు తన్మయత్వం చెందుతారని ఇలాంటి ఆనందపు గడియలు జీవితంలో చిరస్మరణీయంగా మిగులుతాయి అన్నారు. నేటి బాలబాలికలకు మన సంస్కృతిని ప్రతిబింబించే విధంగా రామాయణం మహాభారతం భాగవతం వంటి గ్రంథాలలోని ఔన్నత్యాలను భక్తి పరవశాలను తెలియ చెప్పాల్సిన అవసరం ఉన్నదని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. సుదీర్ఘకాలంగా జిల్లాలో అట రాజకీయ రంగంలో ఉన్నప్పుడు ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్న సమయంలో కూడా నటుడిగా కళాకారునిగా రాజకీయ నాయకుడిగా తనకు ఉన్న అనుభవాన్ని కళామతల్లి సేవకు అంకితం చేస్తున్న చిరకాల మిత్రుడు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ కు పరిషత్ నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. పోటీలను ప్రారంభించిన చైర్పర్సన్ శనివారం ప్రారంభమైన బాలోత్సవ్ కళా ప్రదర్శనలను మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేనిసుజాత రామనాథం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో నైపుణ్యం సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళతారని అన్నారు. ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు తొలిరోజు పోటీలలో భాగంగా శాస్త్రీయ నృత్యాలు, రెండవ స్టేజిపై జానపద నృత్యాల పోటీలను నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుండి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పరిధిలో మధిర,ఖమ్మం, వైరా, కొత్తగూడెం, పాల్వంచ,భద్రాచలం, కల్లూరు, ఎరుపాలెం, బోనకల్, వరంగల్,మానుకోట, హైదరాబాద్, కోదాడ, తిరువూరు, గంపలగూడెం, విజయవాడ, నందిగామ తదితర ప్రాంతాల నుండి పోటీలలో పాల్గొనేందుకు ఎంట్రీలు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. రెండవ రోజు 15న ఆదివారం నాడు నీ సత్తా చాటుకో, నీతి పద్యాలు, ఏక పాత్రలు, సాయంత్రం 6 గంటలకు విచిత్ర వేషాల పోటీలు ఉంటాయి. అనంతరం బహుమతి ప్రధానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బాబ్లా,విశ్రాంత ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరావు, భాను ప్రసాద్, టీ వి రెడ్డి,మారోనిబాయి,దేవాలయ చైర్మన్ మల్లాది వాసు, బ్రహ్మారెడ్డి, ఎండపల్లి పద్మ, కేఎల్వి రావు, మ్మోహత్ బాబు పాల్గొన్నారు.



షైన్ హై స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



... బోనకల్, ప్రభాతవార్త:

స్థానిక షైన్ హై స్కూల్ స్వయం పరిపాలన దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయుల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాగం సేవా ఫౌండేషన్ అధ్యక్షులు భాగం రాకేష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులుగా తమ తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులలో విజేతలుగా నిలిచిన వారికి రాకేష్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం నిర్వహించారు. సందర్భంగా భాగం ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో మొత్తం 56 మంది విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మొహమ్మద్, ప్రిన్సిపల్ అయిటి పాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోవిందపురం లి, నుండి వల్లపురం రోడ్డు పనులు ప్రారంభం



బోనకల్, ప్రభాతవార్త:

గోవిందాపురం(లి) నుండి వల్లపురం వెళ్లేందుకు గతంలో ఈ రోడ్డు వర్షం వస్తే నీళ్ల చెట్లు బురదతో నడవడానికి కూడా వీలు లేకుండా ఉన్నది రైతులు పొలాలు దగ్గరకు వెళ్లాలన్న అనేక ఇబ్బందులు పడుకుంటూ పొలం దగ్గరకు చేరుకునేవారు రైతులు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవతో గోవిందాపురం (లి)వల్లపురం రోడ్డు మంజూరు చేశారు ఈ పనులను. గోవిందాపురం ఎల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మినేని బాబు పనులు శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కళ్యాణపు నాగేశ్వరరావు ఉమ్మినేని కోటయ్య పొన్నం నాగేశ్వరరావు శ్రీను సుబ్బారావు నాగేశ్వరరావు జయరాజు మనోజ్ కుమార్ యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్ మరియు తదితులు పాల్గొన్నారు

ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తి పారదర్శకంగా చేపట్టాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్

చౌక ధరల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు

పెనుబల్లి, నవంబర్ 14, ప్రభాతవా ర్త



జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తి పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. శనివారం పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి1 జీసీసీ చౌక ధరల దుకాణం షాప్ నెంబర్ 2231016 ను పౌర సరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, తనిఖీల్లో భాగంగా రికార్డుల ప్రకారం ఉండాల్సిన నిల్వలతో పోలిస్తే, దుకాణంలో ఏకంగా 67.42 క్వింటాళ్ల స్టాకు తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. తక్షణ చర్యగా దుకాణంలో మిగిలి ఉన్న 3.00 క్వింటాళ్ల నిల్వను స్వాధీనం చేసుకుని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమీప రేషన్ డీలర్‌కు అప్పగించామన్నారు. సదరు చౌక ధరల దుకాణ డీలర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత జీసీసీ మేనేజర్‌కు సిఫారసు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన సరుకులు పూర్తిస్థాయిలో అందేలా జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్లందరికీ, రేషన్ కార్డుదారులకు ఇకేవైసీ ప్రక్రియ, మరణించిన యూనిట్ల తొలగింపుపై అత్యంత ప్రాధాన్యతతో కూడిన సూచనలు జారీ చేశారన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో మొత్తం 13,37,262 రేషన్ యూనిట్లు ఉండగా, ఇప్పటివరకు 84.27 యూనిట్లకు మాత్రమే ఇకేవైసీ ప్రక్రియ పూర్తయినట్లు, రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులందరూ ఇంకనూ ఇకేవైసీ చేయించుకోని యెడల, వెంటనే తమ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని కార్డుదారులకు సూచించారు. అలాగే రేషన్ డీలర్లు తమ పరిధిలోని ఇకేవైసీ పెండింగ్‌లో ఉన్న కార్డుదారులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి సమాచారం అందించి త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. దీనితో పాటు రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించినట్లయితే, అట్టి మరణించిన యూనిట్లను వెంటనే రేషన్ కార్డుల నుండి తొలగించవలసిందిగా తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరేలా ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియలన్నీ పూర్తి చేయడానికి రేషన్ కార్డుదారులందరూ సహకరించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

మధిర నవంబర్ 14 ప్రభాతవార్త



మాజీ ప్రధాని భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ వెంకటేశ్వర్లు తోపాటు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులునాయకులు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహోన్నత నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని కొనియాడారు. దేశ తొలి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆధునిక భారతదేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేశారని తెలిపారు. పరిశ్రమలు, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, వ్యవసాయం, ప్రజాస్వామ్య వ్యవస్థల అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కర్నాటి రామారావు, సర్పంచ్ హారనాథ్ కౌన్సిలర్లు ధారా నాగార్జున, శ్రీపాలశెట్టి వెంకట్రావు, బాణావత్ వెంకటరమణ నాయక్, వంగవీటి రాజశేఖర్, వనమా సూరి, దుంప వెంకటేశ్వరరెడ్డి,బిట్రా ఉద్దండయ్య, సామినేని రామనాథం పలువురు నాయకులు పాల్గొన్నారు.

సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమదోపిడీ!



20 ఏళ్లుగా పనిచేస్తున్నా సెమీ స్కిల్డ్ వేతనాలకు నోచుకోని దుస్థితి

ఆదివారం పనిచేసినా డబుల్ మాస్టర్ కట్.. 20 శాతం బోనస్ అడిగితే 8.33 శాతంతో సరిపెట్టే యత్నం!

జీఎం, ప్రాజెక్టు ఆఫీసర్ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్న శోధ కాంట్రాక్ట్ కంపెనీ?

న్యాయం చేయాలని సింగరేణి ఉన్నతాధికారులకు కార్మికుల వేడుకోలు

రుద్రంపూర్, ప్రభాతవార్త:

బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సంస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం కనీస హక్కులు అందడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏళ్ల తరబడి ఒకే సంస్థలో పని చేస్తూ అనుభవం, నైపుణ్యం సంపాదించినా అందుకు తగిన వేతనాలు అందకపోవడం.. ఆదివారం విధులు నిర్వహించినా డబుల్ మాస్టర్ చెల్లించకపోవడం.. బోనస్ విషయంలోనూ కోతలు విధించడంపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం ఏరియాలో శోధ కాంట్రాక్ట్ కంపెనీ వ్యవహారశైలి ఇప్పుడు కార్మిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

20 ఏళ్ల అనుభవానికి ఆన్‌స్కిల్డ్ వేతనాలా?

గతంలో శోధ కాంట్రాక్ట్ కంపెనీ పరిధిలో పనిచేసిన కార్మికులకు సెమీ స్కిల్డ్ కేటగిరీలో వేతనాలు చెల్లించడంతో పాటు ఆదివారం విధులు నిర్వహిస్తే డబుల్ మాస్టర్ ఇచ్చేవారని కార్మికులు చెబుతున్నారు. ప్రస్తుతం మాత్రం ఆన్‌స్కిల్డ్ వేతనాలే అమలు చేస్తూ, సుమారు రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న అనుభవజ్ఞులకూ అదే వేతనాలు చెల్లిస్తున్నారని వాపోతున్నారు. పనిలో నైపుణ్యం, అనుభవానికి గుర్తింపు లేకుండా అందరినీ ఒకే గాటన కట్టడం తమ శ్రమను దోచుకోవడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంస్థ జారీ చేసిన సర్యుల్యర్, నిబంధనలను సైతం కాంట్రాక్ట్ కంపెనీ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

ఆదివారం పనిచేసినా అదనపు వేతనం సున్నా!

కార్మికులకు వారాంతపు సెలవు రోజైన ఆదివారం విధులకు హాజరైతే నిబంధనల ప్రకారం డబుల్ మాస్టర్ చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో అమలైన విధానానికి భిన్నంగా ప్రస్తుతం అదనపు వేతనం చెల్లించకుండా పని చేయించుకుంటున్నారని మండిపడుతున్నారు. ఆదివారం విధులు నిర్వహించినా దానికి తగిన ప్రతిఫలం లేకపోవడంతో కుటుంబాలతో గడపాల్సిన సమయాన్ని సైతం వదులుకుని పనిచేస్తున్న తమకు అన్యాయం జరుగుతోందని అంటున్నారు. దీనిపై జీఎం, ప్రాజెక్టు ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లినా కంపెనీ యాజమాన్యం స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

20 శాతం బోనస్ అడిగితే.. 8.33 శాతమేనా?

బోనస్ చెల్లింపులోనూ కాంట్రాక్ట్ కంపెనీ వైఖరిపై కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా అదనపు ఉత్పత్తికి కూడా శ్రమిస్తున్న తమకు 20 శాతం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే సర్యుల్యర్ ప్రకారం 8.33 శాతం మాత్రమే చెల్లిస్తామని, ఇతర అలవెన్సులు ఇవ్వబోమని కంపెనీ చెబుతోందని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈ నెల 10న జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించేందుకు కార్మికులు సిద్ధమవడంతో, ఆందోళనకు ముందురాత్రి ఎలాంటి చర్చలు, సంప్రదింపులు లేకుండా ఖాతాల్లో 8.33 శాతం బోనస్ డబ్బులు జమ చేశారని చెబుతున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకుండా ఏకపక్షంగా బోనస్ జమ చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు.

అలవెన్సులు, యూనిఫాంలు ఏమైనట్లు?

బోనస్ ఒక్కటే కాకుండా తమకు రావాల్సిన ఇతర ప్రయోజ నాలపైనా కార్మికులు గళమెత్తుతున్నారు. ఏడాదికి రెండు జతల యూనిఫాంలు, జస్ట్ అలవెన్స్‌తో పాటు టీఏలు, ఇతర వర్తించే అలవెన్సులు చెల్లించాలని కోరుతున్నారు. 26 మాస్టర్ వేత నాలు, ఆదివారం విధులకు డబుల్ మాస్టర్, 20 శాతం బోన స్‌తో పాటు అన్ని అర్హత కలిగిన ప్రయోజనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం 8.33 శాతం బోనస్ చెల్లించి మిగిలిన ప్రయోజనాలను విస్మరించడం సరికాదని అంటున్నారు.

డ్రైవర్ల నిరసన.. నెమ్మదించిన పనులు!

కంపెనీ నిర్లయాలపై డ్రైవర్లు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. తమ సమస్యలను పరిష్కరించకుండా విధులకు రావద్దని చెప్పడం, బోనస్ విషయంలో ఏకపక్షంగా వ్యవహరించడంపై నిరసనగా కొందరు డ్రైవర్లు వాహనాలను నెమ్మదిగా నడుపుతూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది. ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం కార్మికుల శ్రమను వినియోగించుకుంటూ, వారికి రావాల్సిన హక్కులు, ప్రయోజనాల విషయంలో మాత్రం నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

ఒకవైపు సింగరేణి సంస్థ ఉత్పత్తి పెంపు, కార్మిక సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధి గురించి చెబుతుంటే.. మరోవైపు సంస్థ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తమ హక్కుల కోసం ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి నెలకొనడం విరుద్ధంగా ఉందని కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. జీఎం, ప్రాజెక్టు ఆఫీసర్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఇక ఎవరిని ఆశ్రయించాలని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. వేతనాల కేటగిరీ, ఆదివారం డబుల్ మాస్టర్, బోనస్, అలవెన్సులు, యూనిఫాంల అంశాలపై సింగరేణి ఉన్నతాధికారులు తక్షణమే వివారణ జరిపి న్యాయం చేయాలని కాంట్రాక్ట్ కార్మికులు వేడుకుంటున్నారు.

ఈ "సారు" రూటే సపరేటు.!



సిద్ధారెడ్డి

ఆంగ్లంలో ఘనాపాటి.. ఈ కామిశెట్టి"

ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంగ్లీష్‌పై మహా పట్టు

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు తనదైన శైలిలో కోచింగ్

మూడుబోర్డులను ఏకకాలంలో వినియోగిస్తూ బోధన

కేపీ సర్ శిక్షణలో 54 రోజుల్లోనే ఇంగ్లీష్ లో పర్‌ఫెక్ట్

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

ఓ రెండు దశాబ్దాల క్రితం వరకు ఇంగ్లీష్ అంటే వణుకు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏ ఒక్క టీచర్ ఈ భాష సరైన రీతిలో బోధించేవారు కాదు. అలాంటి సమయంలో సర్కారు బడిలో చదివి ఇంగ్లీష్ ను అవపోసన పట్టారు. కామిశెట్టి వెంకటనారాయణ.. ఉరఫ్ కేపీ సర్. బోనకల్ మండలం ముష్టికుంట్లకు చెందిన కేపీ సర్ ప్రస్తుతం పాండురంగాపురంలో కుటుంబంతో సహా నివాసం ఉంటున్నారు. కేపీఖిఎస్ స్కోకెన్ ఇంగ్లీష్ అండ్ ఐఎల్ఈఎస్(కేంబ్రిడ్జ్) కోచింగ్ ఇస్తున్నారు. తెలుగు మాధ్యమంలో చదివినా ఆంగ్లంపై పట్టు సాధించిన ఆయన 54 రోజుల్లోనే ఆంగ్లంలో పర్‌ఫెక్ట్ అయ్యేలా ఓ పద్ధతిగా బోధిస్తున్నారు.


ఇంగ్లీష్ భాష పైనే ఆయనకు పట్టు.

కేపీ నారాయణ తల్లిదండ్రులు సత్యవతి, వీరస్వామి వ్యవసాయ కూలీలు. వారికివిలాంటి ఆస్తిపాస్తులూ లేవు. చదువుకునే రోజుల్లో అనేక ఆర్థిక ఆటుపోట్లను చవిచూశారు. ఖిరెక్కాడితే గానీ డొక్కాడనిఖి స్థితిలో పశ్చాత్తాయి, బోనకల్, లింగాల, ఖమ్మం తదితర ప్రాంతాల్లో భవన నిర్మాణ కూలీ, మేస్త్రీగా పనిచేస్తూ విద్యాభ్యాసం చేశారు.



కమ్యూనికేషన్ స్కిల్స్‌పై వారికి ఉచిత అవగాహన తరగతులు నిర్వహించారు.
రఘునాథపాలెం

ఖమ్మం





సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు ప్రత్యేకం...

బీటెక్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడాలనుకునే వారికి ఇంగ్లీష్‌పై పట్టు కచ్చితమైంది. విదేశీ, ఇతర రాష్ట్రాల కైయింట్ల డీల్ చేయాలంటే కమ్యూని కేషన్ స్కిల్స్ అవసరం.

దీంతో అనేక మంది కేపీ సర్ దగ్గర కోచింగ్ తీసుకుంటున్నారు. ఇప్పటికే సాఫ్ట్‌వేర్‌లు చేస్తున్న అనేక మంది వృత్తిపరమైన అవసరాల రీత్యా ఆన్‌లైన్‌లో ఇంగ్లీష్ శిక్షణ పొందుతున్నారు. ఐటీ విస్తరిస్తున్న దృష్ట్యా ఆంగ్లం అవశ్యకత మరింతగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కేపీ సర్ దగ్గర విదేశాల్లో విద్యాభ్యాస ప్రవేశ పరీక్ష (ఐఈఎల్ఈస్) శిక్షణ పొందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఇలా కోచింగ్ తీసుకున్న అనేక మంది దేశం, విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. పిల్లల కోసం విదేశాలకు వెళ్లే పేరెంట్స్‌కు సైతం స్కోకెన్ ఇంగ్లీష్ నేర్పిస్తున్నారు. 54 రోజుల్లోనే పర్‌ఫెక్ట్ అయ్యేలా బోధిస్తున్నారు. ఏక కాలంలో మూడు బోర్డులను వినియోగిస్తూ బోధన చేయడం కూడా కేపీ సర్ ప్రత్యేకతగా చెప్పవచ్చు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే కాదు... అంతర్జాతీయ వేదికలపై స్పీచ్ ఇచ్చేందుకు సైతం నారా యణ దగ్గర కొచ్చి ఇంగ్లీష్ శిక్షణ తీసుకుంటున్న వారూ ఉన్నారు. ఖిపేద విద్యార్థులకు ఉచితంగా బోధిస్తున్నారు. ఆర్థిక సహాయం కూడా అందిస్తుండడం విశేషం.

అందరి సహకారంతోనే...కేపీ నారాయణ, కేపీఖిఎస్ స్కోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్

పట్టుదల, క్రమశిక్షణ, సమయపాలన ఉంటే ఆంగ్ల భాషా నైపుణ్యం కాదు. ఏదైనా... ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. మా అన్నయ్య శ్రీనివాసరావు స్ఫూర్తి తో నా స్నేహితుడు శివనారాయణ మ్యాథ్స్ నూటికి నూరు మార్కులు సాధించేవాడు. అతన్ని ఆదర్శంగా తీసుకుని నేను ఇంగ్లీష్ లో అలా సాధించాను. ఆ పట్టుదలతోనే ప్రావీ ణ్యం సంపాదించాను. మోడల్ స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్న నా భార్య ఉపాకుమారి తోడ్పాటు, పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ విద్యను ముందుకు తీసుకు వెళ్తున్నాను. నా చిన్ననాట అనుభవించిన ఆర్థి క ఆటుపోట్లను దృష్టిలో ఉంచుకుని పే ద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాను. ఇకముందు కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తాను.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

ఇంటర్ వలీనాన్ని స్వాగతిస్తున్నాం.. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

డిసెంబర్ 26 నుంచి కొత్తగూడెంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 7వ మహాసభలు

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి

భద్రాచలం, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం వెంటనే పీఆర్సీ ప్రకటించాలని, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో కొత్తగూడెంలో నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 7వ మహాసభలను ఉపాధ్యాయుల విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం భద్రాచలం పట్టణంలో నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎస్‌యూటీఎఫ్ 6వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వం వెంటనే పీఆర్సీ నివేదిక తెప్పించి పీఆర్సీని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యా యుల సమస్యలను ఇకనైనా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ విలీన విధానాన్ని టీఎస్‌యూటీఎఫ్ స్వాగతిస్తోందని, అయితే ఈ ప్రక్రియలో ఉత్పన్నమయ్యే విద్యారంగ, మౌలిక సదుపాయాల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే అమలు చర్యలు చేపట్టాలని కోరారు. ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈహెచ్ఎస్ వైద్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో జరగనున్న రాష్ట్ర మహాసభల్లో విద్యారంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, ఉపాధ్యాయుల సమస్యలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.



ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

ఈ సమావేశంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పీఆర్సీతో పాటు ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతానని తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి. మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శులు బి. రాజు, మల్లారెడ్డి, జి. సమ్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా జేఏసీ చైర్మన్ ఏ. రామారావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, వార్డు సభ్యులు ఐ. అనసూయ, పి. లక్ష్మీనారాయణ, టీ. రమ, వి. వీరస్వామి, వి. వరలక్ష్మి, ఎం. రాజయ్య, ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్. శైలజ, ఎస్. విజయకుమార్ తదితర ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్

ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రండి

టీ యు డబ్ల్యూ జే టీజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిత్రా రవి పిలుపు

ఖమ్మం, నవంబర్ 14, ప్రభాతవార్త:



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన జర్నలిస్టుల స్థలాల హామీని అమలు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిత్రా రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలో శనివారం టీ యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశం ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వాలు ఎన్ని మారిన కూడా జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వస్తాయని ఎదురుచూస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం ఈనెల 16న సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు, వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, మహిళా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్డేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు మూల జీవన్ రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు ఉత్కంఠం శ్రీను, కళ్యాణ్, మోహన్, సాయి, తిరువతిరావు, యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎవ్వీవీ సాయి,నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, కూరపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ అవర్....! ప్రాణాలను నిలిపే కీలక సమయం!

రోడ్డు ప్రమాదంలో తొలి గంటే అత్యంత కీలకం

సకాలంలో ప్రథమ చికిత్సతో ప్రాణరక్షణ..

వైకల్య నివారణకు అవకాశం

మెడ,వెన్నెముక గాయాల విషయంలో అప్రమత్తత అవసరం

ఖమ్మం వైద్య విభాగం నవంబర్ 15(ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదం.. క్షణాల్లో జీవితాలను తలకిందులు చేసే మహా విపత్తు. ప్రమాదం జరిగిన తర్వాత బాధితుడికి అందించే తొలి గంట వైద్యం అత్యంత కీలకం.వైద్య పరిభాషలో దీనినే ఖిగోల్డెన్ అవర్ఖి అంటారు. ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాల్లో సరైన ప్రథమ చికిత్స, అత్యవసర వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు మెరుగుపడతాయి. అదే సమయంలో నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి ప్రాణాపాయంగా మారడంతో పాటు శాశ్వత వైకల్యానికి దారితీసే ప్రమాదం ఉందని అంటున్నారు ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్.

నేడు ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం అందించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలకు కొన్ని సూచనలు అందించారు.

తొలి గంటే ప్రాణరక్షక కవచం..

ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడి పరిస్థితిని అంచనా వేయడం ముఖ్యం. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించాలి. బాధితుడు స్పృహలో ఉన్నాడా? శ్వాస తీసుకుంటున్నాడా? అనేది పరిశీలించాలి. అధిక రక్తస్రావం ఉంటే శుభ్రమైన గుడ్డతో గాయంపై ఒత్తిడి పెట్టాలి. మెడ, వెన్నెముకకు గాయాలయ్యే అవకాశం ఉన్నందున బాధితుడిని అనవసరంగా కదిలించకూడదు. ఎముకలు విరిగినప్పుడు గాయపడిన భాగాన్ని కదలకుండా స్థిరంగా ఉంచాలి. వీలైనంత త్వరగా సమీపంలోని ట్రామా కేర్ సెంటర్‌కు తరలించాలి.





అత్యుత్సాహం వద్దు.. అప్రమత్తతే ముద్దు...

ప్రమాద బాధితులకు సాయం చేయాలనే ఉద్దేశంతో కొందరు వేసే చిన్న పొరపాట్లు కూడా ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉంది. మెడను తిప్పడం, చేతులు కాళ్లు లాగడం, అవసరం లేకుండా బాధితుడిని కదిలించడం చేయకూడదు. ఎముక బయటకు కనిపిస్తే తిరిగి లోపలికి నెట్టే ప్రయత్నం చేయరాదు. రక్తస్రావం అవుతున్న గాయంలో ఇరుక్కున్న వస్తువులను తొలగించకూడదు. బాధితుడికి నీళ్లు, ఆహారం ఇవ్వకూడదు. గాయపడిన వ్యక్తిని ఒంటరిగా వదిలేయకుండా వైద్య సహాయం అందేవరకు పర్యవేక్షించాలి.

ఆర్థోపెడిక్ గాయాలపై ప్రత్యేక శ్రద్ధ...

రోడ్డు ప్రమాదాల్లో చేతులు, కాళ్ల ఎముకలు విరగడం, తుంటి ఎముక దెబ్బతినడం, మోకాళ్లు, భుజాల కీళ్లకు గాయాలు కావడం, వెన్నెముకకు తీవ్ర నష్టం కలగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కొన్ని సందర్భాల్లో బయటకు చిన్న గాయంలా కనిపించినా లోపల తీవ్రమైన రక్తస్రావం, నరాలు, రక్తనాళాలకు నష్టం జరిగి ఉండవచ్చు. అందువల్ల బాధితుడికి నొప్పి తక్కువగా ఉందని నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించాలి. అవసరాన్ని బట్టి శస్త్రచికిత్స, తదుపరి ఫిజియోథెరపీ, పునరావాస చికిత్సలు అందించాలి.

నివారణే అసలైన పరిష్కారం...

హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనం నడపక పోవడం, అతివేగానికి దూరంగా ఉండటం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకపో వడం వంటి జాగ్రత్తలు పాటించాలి. రోడ్డు ప్రమాదం జరిగినవుడు క్షతగాత్రులను చూసి వెళ్లిపోకుండా బాధ్యతగా స్పందించాలి. ప్రతి ఒక్కరికీ ప్రథమ చికిత్స పై కనీస అవగాహన ఉంటే ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడవచ్చు.

ప్రమాదం జరిగిన తొలి గంటను నిర్లక్ష్యం చేయకండి.. ఆ ఒక్క గంటలో అందించే సకాలపు వైద్యమే ఒక కుటుంబానికి తిరిగి ఆనందాన్ని అందించగలదని అంటున్నారు డాక్టర్ తోట లక్ష్మ ణ్ కుమార్.

ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలి తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర బాధ్యులు: గోపగాని

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక రాష్ట్ర బాధ్యులు గోపగాని శంకర్ రావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని డీవీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. జార్ఖండ్ తరహాలో తెలంగాణలోనూ ఉద్యమకారులకు పెన్షన్ అందించాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం, ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు బట్టు రాజేందర్ నాయక్, నాయకులు వలసాల వెంకటరామారావు, జీవీ, పున్నం బిక్షపతి, ఆర్. మధుసూదన్ రెడ్డి, దుర్యాల సుధాకర్, జంపాల శ్రీను, పిళ్లె రాబిన్ కుమార్, గాండ్ల సురేష్,



జాడి చొక్కారావు, మెరుగు రవీంద్రనాథ్, నల్లమోతు సురేష్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, కత్తి రాము, లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు బోయిల్ల వెంకటేశ్వర్లు, హుస్సేన్, వంకదోత్ భాస్కర్, పనితీ సామ్రాజ్యం, పగడాల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భారత్ సమ్మిట్‌లో ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:

హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్2026లో శనివారం పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ప్రపంచ దేశాల మధ్య సహకారం, ప్రజాస్వామ్యం, ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో ఆయన పాల్గొన్నారు. సుమారు 70 దేశాల ప్రతినిధులు హాజరైన ఈ సమ్మిట్‌లో కృత్రిమ మేధస్సు, వాతావరణ మార్పులు, యువత, మహిళా సాధికారత తదితర అంశాలపై చర్చలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

మణుగూరులో బాలల దినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శనివారం మణుగూరు పట్టణ, మండల పరిధిలోని పలు విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ వల్లభనేని అజయ్ కుమార్, హాఫ్‌ఫుల్‌నెస్ ప్రతినిధి బాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చుకోవాలని సూచించారు.

సుందరయ్య నగర్‌లోని బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్‌లో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్లు



రమ, రాంబాబు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, తల్లిదండ్రులు చిన్ననాటి నుండే పిల్లలకు క్రమశిక్షణ నేర్పాలన్నారు. అనంతరం డ్రాయింగ్, డ్యాన్స్, వొకాబులరీ పోటీల్లో విజేతలకు పతకాలు అందజేశారు.

మండలంలోని సమితి సింగారం జెడ్పీహెచ్ఎస్, సంతోష్ నగర్ ప్రైమరీ స్కూల్, గుట్టమల్లారం అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ



సందర్భంగా సర్పంచ్ జంపేశ్వరి, హెచ్ఎం నాగశ్రీ, పంచాయతీ కార్యదర్శి సాయి మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ, విద్య, ఆరోగ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలకార్మిక వ్యవస్థ, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలచెరువులో బాల గ్రామసభ

బాలల సమస్యలు, విద్యాహక్కుల అమలుపై ప్రత్యేక దృష్టివిద్యార్థుల సమస్యలు తెలుసుకున్న ఎంపీడీవో ముత్యాలరావు

అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 14:

బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, బాలల సంక్షేమమే లక్ష్యంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో సర్పంచ్ ఎట్టి నరేష్ అధ్యక్షత న బాల గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ముత్యాలరావు పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. బాలబాలికల సమస్యలు, వారికి అందుతున్న విద్యా సదుపాయాలు, విద్యాహక్కుల అమలు, పాఠశాలల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. విద్యార్థులు తమ సమస్యలను స్వేచ్ఛగా సభ దృష్టికి తీసుకురావాలని, బాలల హక్కులకు భంగం కలగకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బాల్యం నుంచే ప్రతి ఒక్కరికీ విద్య అందడం అత్యంత ముఖ్యమని, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రత, మంచి నడవడికను అలవర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో గ్రామపంచాయతీ, పాఠశాలల ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే బాలల



భద్రత, ఆరోగ్యం, పోషకాహారం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, బాలికల రక్షణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి అభిప్రాయాలకు, సమస్యలకు బాల గ్రామసభలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడం బాల గ్రామసభ ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా వక్తలు తెలిపారు.

ఆశ్రమ పాఠశాలలో బాల గ్రామసభ

బాలల భద్రత,విద్యాభివృద్ధిపై విద్యార్థులకు అవగాహన

అశ్వాపురం,ప్రభాతవార్త, నవంబర్ 14:

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గొందిగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం గొందిగూడెం ఆశ్రమ పాఠశాల వద్ద బాల గ్రామసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, 18 సంవత్సరాల లోపు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే



ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమశిక్షణతో చదువుతూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్య ప్రాముఖ్యత,మంచి నడవడిక,వ్యక్తిగత భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా బాలికల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మధ్య తేడాలను వివరించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కె. గంగయ్య,పంచాయతీ కార్యదర్శి పి. మధుసూదన్ రావు,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోడిగ రామారావు,వార్డెన్ వెంకటేశ్వర్లు,అంగన్వాడీ టీచర్లు కళ్యాణి,శారద,హేమలత, గొందిగూడెం యువజన సభ్యులు చిప్పోడి లక్ష్మణ్, తెల్లం భాను, గొల్లపల్లి బాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సముదాయాల్లో సిసి కెమెరాల ఏర్పాటు అవసరం: ఎస్ఐ



పినపాక, ప్రభాత వార్త, నవంబర్ 14.

వ్యాపార సముదాయాలలో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు సి సి కెమెరాల ఏర్పాటు అత్యవసరం అని ఇ బయ్యారం ఎస్ఐ రఘు సూచించారు.ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం వ్యాపార యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ రఘు పాల్గొని మాట్లాడుతూ వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.సీసీ కెమెరాల వలన నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు.ముఖ్యంగా యువతను మత్తు పదార్థాలు,డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, డ్రగ్స్ నివారణలో పోలీసులు, వ్యాపారులు,ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా డ్రగ్స్ విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్థానిక ఇ బయ్యారం వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఆశ్వాపురం,ప్రభాతవార్త,నవంబర్ 14:



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈ సందర్భంగా సర్పంచ్ మడకం మూలమ్మ చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడికను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతాప్,వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా..

కాంగ్రెస్ ప్రభుత్వ మరో ముందడుగు
ఈ నెల 19న కుటుంబ బీమా పథకానికి
శ్రీకారం చుట్టనున్న సీఎం రేవంత్ రెడ్డి
అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని
సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే కోరం

ఇల్లందు, నవంబర్ 14, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుటుంబ బీమా పథకాన్ని అమల్లోకి తీసుకువస్తోందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఈ నెల 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. శనివారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువస్తోందన్నారు. ఇప్పటికే పేద ప్రజల సంక్షేమం కోసం ఉచిత సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా, పంటలకు బోనస్, రుణమాఫీ వంటి కార్యక్రమాలను చేపట్టి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల పేర్లతో కొనసాగుతున్న పథకాల పేర్లను మార్చడం బీజేపీ ప్రభుత్వ విధానానికి నిదర్శనమని విమర్శించారు. ఈ నెల 19న ప్రారంభం కానున్న కుటుంబ బీమా పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా సర్పంచులు, వార్డు



కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతి కుటుంబం ఈ పథకానికి దరఖాస్తు చేసుకుని, సంబంధిత అధికారుల సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదలపల్లి అనసూర్య, పులిగళ్ల మాధవరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బోళ్ల సూర్యం, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధుమేహంపై అప్రమత్తతే ఆరోగ్యానికి రక్ష

ఇల్లందు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త:

మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల నేపథ్యంలో మధుమేహ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కే. శారదాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మధుమేహం బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం అవసరమన్నారు. అనంతరం వైద్యులు బి. గంటయ్య మధుమేహ వ్యాధి రావడానికి గల కారణాలు, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, వ్యాయామం తదితర అంశాలపై వివరించారు. రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి వైద్యుల సలహా మేరకు చికిత్స తీసుకుంటే నియంత్రణలో ఉంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన నిర్వాహకులు ఐ.డి.



ప్రభాకర్ రావు, ఏరియా ఇంజనీర్ లక్ష్మణమూర్తి, ఏరియా భద్రతాధికారి రామదాసు, వైద్యులు మురళీమోహన్, దిలీప్ కుమార్, రామ్మూర్తి, వినయ్ సాగర్, జి. సుధాకర్, జె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. జీఎం కార్యాలయ ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది, ఇతర ఉద్యోగులు, చికిత్స కోసం వచ్చిన రోగులు కార్యక్రమంలో పాల్గొని మధుమేహ వ్యాధిపై అవగాహన పొందారు.

ఐదు రోజులకే సస్పెన్షన్ ఎత్తివేత వెనుక మతలబేమిటి?

ఇల్లందు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త:

మర్రిగూడెం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు రమేష్‌పై విధించిన సస్పెన్షన్‌ను కేవలం ఐదు రోజులకే ఎత్తివేయడంలో ఆంతర్యమేమిటని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జె. గణేష్, పీడీఎస్‌యూ (ప్రజాపంథా) ఇల్లందు డివిజన్ కార్యదర్శి గంగాధర గణేష్ విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు రమేష్ గత కొంతకాలంగా పాఠశాలకు గైర్హాజరవుతూ, సెలవులు పెట్టకుండానే జీతభత్యాలు పొందుతున్నారనే ఆరోపణలపై ఐదుగురు మండల విద్యాధికారులు మూడేళ్లపాటు పరిశీలన జరిపినట్లు తెలిపారు. పాఠశాల ఆన్‌లైన్ హాజరు వివరాలు, గ్రామస్తుల అభిప్రాయాలను



పరిగణనలోకి తీసుకున్న అనంతరం అధికారులు సస్పెన్షన్ విధించారని పేర్కొన్నారు. అయితే ఐదు రోజులకే జిల్లా విద్యాశాఖ అధికారి సంతృప్తి చెందానంటూ సస్పెన్షన్ ఎత్తివేయడం వెనుక కారణాలేమిటని నిలదీశారు. సస్పెన్షన్ ఎత్తివేసిన అనంతరం శిక్షలో భాగంగా దూర ప్రాంతాలకు బదిలీ చేయాల్సి ఉండగా, ఇల్లందు పట్టణంలోని పాఠశాలలోనే తిరిగి విధులు కేటాయించడం ఏ విధమైన శిక్ష అని ప్రశ్నించారు. తప్పు చేసిన ఉపాధ్యాయులకు అనుకూలమైన ప్రాంతాల్లో పోస్టింగులు ఇవ్వడమే విద్యాశాఖ అధికారుల పనితీరా అని విమర్శించారు. మరోవైపు ఇల్లందు జేబీఎస్ పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు వెంకట్రాములుపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కమిటీల పేరుతో విచారణను సాగదీస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. విద్యార్థినులకు రక్షణ కల్పించాల్సిన విద్యాశాఖ అధికారులే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులకు అండగా నిలిస్తే బాలికల భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించే ఉపాధ్యాయుల పట్ల అధికారులు ఉపేక్షించకుండా సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ప్రైవేట్ పాఠశాలలోనూ ఫీజు రాయితీ అభినందనీయం : విద్యావేత్త రవికాంత్

తల్లాడ నవంబర్ 14 ప్రభాతవార్త

విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడం తో పాటు ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం చేపడుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమం అభినందనీయమని విద్యావేత్త రవికాంత్ అన్నారు. విద్యార్థులకు లభిస్తున్న ఇలాంటి అవకాశా లను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. యూనివర్సల్ విద్యాలయంలో శనివారం గత విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి పదో తరగతివరకు మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిర్వహించారు. ఆయా తరగతుల్లో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు చెల్లించిన ఫీజులో 50 శాతం తిరిగి అందజేశారు. ప్రభుత్వం కూడా చేయలేని విధంగా యూనివర్సల్ విద్యాలయం యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల కోసం కష్టపడి పనిచేసి పాఠశాలను అభివృద్ధి చెయ్యటానికి కృషి చేసిన రోహిణి, సిరి, నాగమణి లను యాజమాన్యం సన్మానిచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టి.కే ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా,పి ఇ టి నాగి,ఉపాధ్యాయులు యాకుబ్, రవి,మనీషా, బీజాన్, రాము, ప్రమీల, రమేష్, రోహిణి, సిరి, నాగమణి, జాన్ పాషా, రమ్య, హేమ, లావణ్య, సమత, అరుణ, రమ, ఝాన్సీ, కృష్ణవేణి, గీత,కుమారి పాల్గొన్నారు.



ఓబి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఇల్లందు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త:

కొత్తగూడెం ఓబీ సోడా కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొక్కు సారంగపాణి, జె. సీతారామయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం కార్మికుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. శనివారం ఇల్లందులోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఓబీ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సమ్మె చేస్తున్న కార్మికులకు ఐఎఫ్‌టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఎండీ రాసుద్దీన్, గౌని నాగేశ్వరరావు, ఎన్. సంజీవ్, మోత్కూరి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి ఎమ్మెల్యే కోరం



ఇల్లందు, నవంబర్ 14, ప్రభాతవార్త:

భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ ఆశయాలను స్మరించుకుంటూ బాలల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండెల రాజు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, కోరం సురేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పులిగండ్ల మాధవరావు, ఏదల్లపల్లి అనసూర్య, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రగతి విద్యాలయంలో స్వయం పాలన దినోత్సవం

గుండాల, నవంబర్ 14 ప్రభాతవార్త :



జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో మన దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రగతి విద్యాలయంలో విద్యార్థిని, విద్యార్థులు స్వయం పాలన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాలయం కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం బాలల దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గణేష్, ఉపాధ్యాయులు వెంకన్న, శోభా, రమ్య, మోనిక, శిరీష, శ్రావణి శకుంతల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యతకు తిలోదకాలు..అధికారుల పర్యవేక్షణ ఏదీ?

ఆర్ అండ్ బి నిధులు నీటిపాలు..
రెండేళ్లు గడవక ముందే మళ్లీ కోతకు గురైన రహదారి
రాళ్ల బంజర చెరువు వద్ద రోడ్డు దుస్థితి
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

దమ్మపేట రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త



:దమ్మపేట మండల పరిధిలోని రాళ్ల బంజర–సీతారామపురం రహదారిపై రాళ్ల బంజర చెరువు వద్ద రోడ్డు మరోసారి కోతకు గురికావడం అధికారుల పనితీరుకు, కాంట్రాక్టర్ నిర్మాణ నాణ్యతకు అద్దం పడుతోంది. గత ప్రభుత్వ హయాంలోనే ఈ రహదారి చెరువు వద్ద కోతకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ అండ్ బి నిధులతో దెబ్బతిన్న ప్రాంతంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టి మరమ్మతులు పూర్తి చేశారు.అయితే లక్షలాది రూపాయల ప్రజాధనంతో చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించారా? అన్న అనుమానాలు ప్రస్తుతం వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్ లాభాపేక్షతో పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిశితంగా పరిశీలించి పర్యవేక్షించాల్సి ఉండగా, వారి పర్యవేక్షణ లోపం కూడా ఈ పరిస్థితికి కారణమైందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పని పూర్తయి రెండేళ్లు కూడా గడవకముందే మురుసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు అదే ప్రాంతంలో మళ్లీ రోడ్డు కోతకు గురై కందకం ఏర్పడింది. దీంతో ప్రభుత్వ నిధులు వెచ్చించి చేసిన మరమ్మతుల ప్రయోజనం ఏమిటనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ముందస్తు నాణ్యతా ప్రమాణాలు పాటించి ఉంటే ఇంత తక్కువ కాలంలోనే రహదారి మళ్లీ దెబ్బతినేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి!సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు రాళ్ల బంజర చెరువు వద్ద రహదారి కోతకు గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, గతంలో చేపట్టిన నిర్మాణ పనుల నాణ్యతపై విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. నాణ్యతా లోపాలు తేలితే బాధ్యులైన కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా భవిష్యత్తులో భారీ వర్షాలు వచ్చినా రహదారి దెబ్బతినకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పనుల నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూర్తి వివరాల కొరకు ఆర్‌అండ్ బి అధికారులను వార్తా ప్రతినిధి ఫోన్ ద్వారా సంప్రదించగా వారు అందుబాటులోకి రాలేదు.

సీతారామ భూ నిర్వాసితుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తాను:

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ

దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:



సీతారామ ఎత్తిపోతల పథకం కోసం భూములు ఇచ్చి నష్టపోయిన నిర్వాసితుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శనివారం ఉదయం మంత్రి తుమ్మలను సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులు కలిశారు. మండలంలోని మొండివరై 10వ ప్యాకేజీ కింద భూములు కోల్పోయిన బాధిత గ్రామస్తులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను మంత్రికి ఏకరువు పెట్టారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ విలువైన భూములను త్యాగం చేశామని, అయితే భూసేకరణ, పరిహారం, పునరావాస ప్యాకేజీలకు సంబంధించి ఇంకా పలు సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నిర్వాసితుల గోడును సావధానంగా విన్న మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మొండివరై 10వ ప్యాకేజీ భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సాంకేతిక, పరిహార సమస్యలపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి గారితో ప్రత్యేకంగా మాట్లాడతానని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా చర్యలు తీసుకుని, సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యలకు ముగింపు పలికేలా కృషి చేస్తానని మంత్రి వారికి స్పష్టమైన హామీ ఇచ్చారు. మంత్రి సానుకూల స్పందనతో భూ నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు కాసాని నాగప్రసాద్, దొడ్డ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణీకి అత్యవసర సేవలు

పేట ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:

అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ గర్భిణీకి అత్యవసర వైద్య సేవలు అందించారు. మండలంలోని గుంటిమడుగు గ్రామానికి చెందిన ఆశీ సమ్మక్క అనే గర్భిణీ ప్రసవం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి రాగా వైద్యులు ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స చేపట్టారు. అయితే ఆ సమయంలో అనూహ్యంగా తీవ్ర రక్తస్రావం చోటుచేసుకోవడంతో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారడంతో తల్లిని కాపాడటం వైద్యులకు పెద్ద సవాలుగా మారింది. అయినప్పటికీ ఏమాత్రం ఆందోళనకు గురికాకుండా స్థానిక గైనకాలజీ వైద్యులు డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ మోనిక ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించి అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్సను కొనసాగించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ వైద్య నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రసవాన్ని విజయవంతంగా నిర్వహించి పండంటి బిడ్డకు పురుడు పోశారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ, సమయోచిత వైద్య సేవల ఫలితంగా తల్లీబిడ్డ ఇద్దరూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. సరైన సమయంలో స్పందించి ఎంతో నిబద్ధతతో వైద్య సేవలు అందించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేకంగా అభినందించారు.

జవహర్ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:



బాలల దినోత్సవ వేడుకలు శనివారం స్థానిక జవహర్ విద్యాలయంలో ఘనంగా జరిగాయి. బాల బాలికలు ప్రదర్శించిన పలు నృత్యాలు ప్రేక్షకులందరికీ ఆకర్షించాయి. పలు పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో సృజనాత్మకతను, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకురాలు భారతిదేవి, కరస్పాండెంట్ ఇనుగంటి ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ మైథిలితో పాటుగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నారాయణపురంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

అశ్వారావుపేట , నవంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని నారాయణపురం ప్రభుత్వ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలుఅత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మడకం కుమారి విద్యార్థులతో ముచ్చటిస్తూ భారత తొలిప్రధాని నెహ్రూకి పిల్లల పట్ల ఉన్న ప్రేమ, ఆయన వారితో ఏ విధంగా మమేకమయ్యారో చక్కగా వివరించారు. బాలలదినోత్సవాన్ని పురస్కరించుకుని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయులుగా మారారు.



విద్యార్థులే ఉపాధ్యాయులై.. స్వయం పాలన

దినోత్సవంఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

దమ్మపేట,రూరల్ నవంబర్ 14 ప్రభాత వార్త



:దమ్మపేట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా హెచ్.ఎం.టి. హేమలత వ్యవహరించగా, 9, 10వ తరగతులకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తరగతులు నిర్వహించారు. ప్రతి సబ్జెక్టుకు ఒక్కొక్క విద్యార్థిని ఉపాధ్యాయుడిగా కేటాయించి పాఠాలు బోధించారు. కంప్యూటర్, ఆర్ట్స్, వ్యాయామం, క్రాఫ్ట్ వర్క్‌తో పాటు పాఠశాలలోని వివిధ విభాగాల్లోనూ విద్యార్థులే గురుబాధ్యతలు నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల బాధ్యతలు, బోధనా విధానాలు, పాఠశాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కలిగింది. ముగింపు కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. టి. ఉషారాణి, ఏఏఎంసీ చైర్మన్ ఎస్. శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ బోధకులుగా, సేవకులుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నేడు పూసుకుంట లో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె పర్యటన

దమ్మపేట, రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త :



దమ్మపేట మండలంలోని పునాసుకుంట గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించనున్నారు. పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:

దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఆంగోత్ శ్రీను (శ్రీనివాసరావు), వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి దుర్గారావు, పంచాయతీ సిబ్బంది కలిసి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్రమంలో దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.జయంతి వేడుకల అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధం, తాగునీటి సరఫరా తదితర పలు ముఖ్య అంశాలపై సభ్యులు సవివరంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ ఫలాలు..

కారేపల్లి నవంబర్ .14 ప్రభాతవార్త

గ్రామాల్లో బాల్య వివాహాలను నియంత్రించాలని మండల తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు. ఎంపీడీవో భానోత్ పద్మ లు అన్నారు. భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ నందు సర్పంచ్ బానోత్ హిరాలాల్ అధ్యక్షతన శనివారం సంక్షేమ పథకాల పట్టాల పంపిణీ, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో బానోత్ పద్మ, తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు పాల్గొనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు .అలాగే బాల్యవివాహాలను అరికట్టడం ద్వారా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన వారమవుతామని తెలిపారు. అలాగే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, పెన్షన్ మంజూరి పత్రాలు, స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. సర్పంచ్ హీరాలాల్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులందరికీ పారదర్శకంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాల కాలం లో భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ లో సుమారు 100 కు పైగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ చీరలు,గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, సన్న వడ్ల బోనస్ ఆసరా పెన్షన్ల పథకాలను అందజేసి లబ్ధిదారులకు మరింత చేరువయ్యామని, మీరు కూడా సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వాన్ని మరో మారు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ బిక్కులాల్, పంచాయతీ సెక్రటరీ పెండ్ర అనిల్ , జిపిఒ సుమతి,వార్డు సభ్యులు గాంధీ,నాగేష్, కిషన్, మహేష్, అంకి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గూగులోతు హర్షా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోతు భీముడు, భగవాన్ దాస్, రాంబాబు, రాజేష్, రేషన్ డీలర్లు దల్ సింగ్, చంటి, అంగన్వాడి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మాదారంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



ా కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త

మాదారం ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ కు ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలు మంజూరైనట్లు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు. మండల పరిధిలోనిమాదారం గ్రామపంచాయతీలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించే క్రమంలో నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎంపీ రఘురాం రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా నిధుల మంజూరుకు చేశారన్నారు.ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే పాఠశాల ఆవరణకు రక్షణ కలగడంతో పాటు విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు..ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా.. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఒ ఇస్తారి డీలర్ మంగతాయి వివో ఏ కుర్ర శీను వార్డు మెంబర్లు మల్టీపర్పస్కర్లు వెంకన్న గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం

‘‘నేటి పిల్లలే ...రేపటి దేశ పిల్లర్లు’’

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త)

నెహ్రూ 137వ జయంతిని 6పురస్కరించుకొని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం కన్నుల పండుగగా జరుపుకోవడం జరిగింది. కరస్పాండెంట్ డాక్టర్. పి. భుమేష్ రావు మరియు ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ మొదట ప్రధాని జవహర్ లాల్ నెహ్రు చిత్ర పటానికి పూల మాలలను అలంకరించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్. పి. భుమేష్ రావు



మాట్లాడుతూ అందరం అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం. అభం శుభం తెలియని ఆ పసి మనుసులు, పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు అందుకే దేశవ్యాప్తంగా నవంబర్ 14న బాలల దినోత్సవం ను జరుపుకుంటాము. దీనికి కారణం మన భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జన్మ దినోత్సవం. ప్రధానిగా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ బాలలంటే మక్కువతో ప్రతి రోజు వారికోసం సమయం కేటాయించుకొని పిల్లలతో సరదాగా గడిపేవాడు. పిల్లలు నెహ్రూ ని ప్రేమగా ‘‘చాచా’’ అని పిలుచుకొనే వారు. పిల్లలను జాతి సంపదగా భావించి అందరు వారి భవితవ్యానికి కృషి చేయాలని నేటి బాలలను రేపటి దేశ పిల్లర్లుగా తీర్చిదిద్దే భాద్యత మన అందరకు ఉందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్. పి. భుమేష్ రావు మరియు ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఎ.ఓ నరసింహారావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెబ్బవ్నర ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పాలనా దినోత్సవం

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త)

వైరా మండలం రెబ్బవరం గ్రామం లోని రెబ్బవరం ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని బాలల దినోత్స్నవ గా జరుపు కుంటున్నాం. ఈ సందర్భం గా పాఠశాల లో స్వయం పాలనా దినోత్సవం విర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోదించి మంచి అనుభూతిని పొందారు.ఈ స్వయం పాలన లో ప్రధానోపాధ్యాయునిగా షేక్ ఇమ్రాన్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుని గా రిజ్వానా, జిల్లా



విద్యాశాఖాధికారి గా యన్ చరణ్, మండల విద్యాధికారి గా తూము రాకేశ్, వ్యాయామ ఉపాధ్యాయునిగా కౌశిక్, వినయ్ కుమార్,ఆఫీస్ సబార్డినేట్ గా ఉపేందర్ లు బాధ్యతలు నిర్వహించారు. స్వయం పాలన లో పాల్గొన్న ఉపాధ్యాయ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలల తో నివాళులు అర్పించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్వయం పాలన లో ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వెంకట్రావు, కిరణ్, లలిత, భవాని, వేదన, బ. ా గ్యలక్ష్మి, సరస్వతి,శ్రీనివాసులు,నరసింహారావు,మోహనరావు,చంద్రశేఖర్,లక్ష్మీ,రాధ,శ్రావణి,శీలత, జాన్ బీ లు పాల్గొన్నారు.ఈ పాఠశాల లో పనిచేసి పదవీవిరమణ చేసిన దొడ్డ వరప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

12వ వార్డులో తాగునీటి పైప్‌లైన్ లీకేజీకి పరిష్కారం

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో వాసవి కళ్యాణ మండపం వద్ద గత కొంతకాలంగా తాగునీటి పైప్‌లైన్ లీకేజీ సమస్యతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మున్సిపల్ అధికారులు సంబంధిత ప్రాంతంలో లీకేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పాత పైపుల స్థానంలో నూతన పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. తాగునీటి వృథాను అరికట్టి, స్థానికులకు సక్రమంగా నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టారు. వృధాగా పోతున్న తాగునీటిని అరికట్టినందుకు స్థానిక 12వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



తెలంగాణ మున్నూరు (పటేల్స్) సంఘం ఎన్నిక. .జిల్లా అధ్యక్షులు శెట్టి రంగారావు ...



కొణిజర్ల నవంబర్ 14 ప్రభాత వార్త:

ఖమ్మం రాపర్తి నగర్ పరిధి,రాపర్తి శరత్ క్యాంప్ ఆఫీస్ నందు జరిగిన సమావేశంనందు మున్నూరు కాపు సంఘం ఎన్నిక ఘనంగా జరిగింది.. ఇట్టి నూతన కమిటీలో మండల పరిధి,తనికెళ్ళ గ్రామం నుంచి జిల్లా ప్రచార కార్యదర్శి గడల రామారావు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా యాస నరసింహారావు జిల్లా కార్యవర్గ సబ్యుడుగా బండి లక్ష్మీనారాయణ నూతన కమిటీ సభ్యులుగా నియమించడం జరిగిం ఈ సందర్భంగా శెట్టి రంగారా , కనిశెట్టి నర్సయ్య మాట్లాడుతూ, యాదగిరి గుట్ట నందు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీ కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో జరిగే ఎన్నికల సన్నాహక సమావేశంకు హాజరయ్యి జయప్రదం చేయాలని కోరారు..

సహకార వారోత్సవాలను ప్రారంభించిన చైర్మన్ వీరభద్రం

కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :



సహకార బ్యాంకు సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం కోరారు.73వ, నవ్ాకార వారోత్సవాల సందర్భంగా కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ఏడు రంగుల సహకార పతాకాన్ని శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను రైతులకు వివరించారు.ఈ కా ర్యక్రమంలో సంఘ డైరెక్టర్లు,సెక్రటరీ గాదె సత్యం,రైతులు అజ్మీర రాందాస్, అజ్మీర అర్జున్, సూదనపు కోటయ్య, కొర్ర రాములు, గాదె నాగయ్య, కేశగాని నాగయ్య, కేశగాని శ్రీనివాస్ గౌడ్,పుచ్చకాయల సత్యనారాయణ,సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రతి కుటుంబానికి జీవిత బీమాపై అవగాహన కల్పించాలి: ప్రమీల

కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త



మండలంలో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారిని ఐసిడిఎస్ పిడి ఆలేటి ప్రమీల అన్నారు.ఈ నెల 19 నుండి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నిర్వహణపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 19 నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం నమోదుపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం నుండి నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందని వివరించారు. సంబంధించి ప్రతి గ్రామపంచాయతీలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ జీవిత బీమా ఆవశ్యకతను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు ఎంపీడీవో, బి పద్మ ,ఐసిడిఎస్ సిడిపిఒ కే ఉమా తదితరులు పాల్గొన్నారు.

వి ఎస్ ఎస్ సభ్యులు జీవనోపాధుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి...

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్..

.. సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవా ర్త



నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ఆధ్వర్యంలో వన సంరక్షణ సమితి సభ్యులకు , అటవీ క్షేత్రస్థాయి సిబ్బందికి క్షేత్రస్థాయి సాంకేతిక ఆవిష్కరణలసద్వినియోగం, జీవనోపాధుల అభివృద్ధి ఆర్థిక స్వావలంబనపై శిక్షణ కార్యక్రమంశనివారంనిర్వహించారు. ఈ సందర్భంగా వన సంరక్షణ సమితి సభ్యులు అడవుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించడంతో పాటు, అందుబాటులో ఉన్న అటవీ వనరులను చట్టబద్ధంగా,పర్యావరణానికి హాని కలగకుండా సద్వినియోగంచేసుకోవాలని ఎన్ వి ఎఫ్ ప్రతినిధులు రాహుల్ ప్రకాష్, జోగేంద్ర పాత్రు, దివ్యన్స్ సూచించారు.సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించుకొని స్థానికంగా లభించే వన ఉత్పత్తుల ఆధారంగా వివిధ జీవనోపాధి మార్గాలను అభివృద్ధి చేసుకోవాలని, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని వారు వివరించారు.వన సంరక్షణ సమితి సభ్యులు కేవలం అడవుల పరిరక్షణకే పరిమితం కాకుండా, జీవనోపాధుల ద్వారా తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకొని స్వావలంబన సాధించాలని వారు తెలిపారు.అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ మార్గదర్శకత్వం అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలనిసూచించారు.వన సంరక్షణతో పాటు గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే స్థిరమైన అటవీ సంరక్షణ సాధ్యమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి రేంజ్ అధికారి యల్లయ్య, తల్లాడ రేంజ్ అధికారి ఉమా,నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు రాహుల్ ప్రకాష్, జోగేంద్ర పాత్రు, దివ్యాన్ షు, అటవీ సిబ్బంది వనసంరక్షణ సమితిసభ్యులు పాల్గొన్నారు.

కోయగూడెం-3, శ్రావణపల్లి బొగ్గు బ్లాకులను సింగరేణి దక్కించుకోవాలి...

వేలంలో సమర్థవంతంగా పాల్గొనాలి... ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ జనక్ ప్రసాద్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరావు..

.. సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త



ఈ నెల 17వ తేదీన జరగనున్న బొగ్గు బ్లాకుల వేలంలో కోయగూడెం-3, శ్రావణపల్లి బొగ్గు బ్లాకుల కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) తప్పనిసరిగా పాల్గొనాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేసినట్లు సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.గతంలో తాడిచెర్ల, మణుగూరు డిప్ బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయించిన విధంగానే కోయగూడెం-3, శ్రావణపల్లి బొగ్గు బ్లాకులను కూడా సింగరేణి దక్కించుకునేలా చర్యలు చేపట్టాలనికోరారు.కోయగూడెం-3 బొగ్గు బ్లాక్‌లో సుమారు 100 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, 20 ఏళ్ల కాలపరిమితి ఉంది.ఈ రెండు బొగ్గు బ్లాకులు సింగరేణి పరివాహక ప్రాంతంలో ఉండటంతో సంస్థ భవిష్యత్తు ప్రయోజనాల దృష్ట్యా వాటిని సింగరేణి దక్కించుకోవడం అత్యంత కీలకమని యూనియన్ పేర్కొంది. ఈ బ్లాకులను ఇతర ప్రైవేటు సంస్థలు దక్కించుకుంటే సింగరేణి ప్రయోజనాలతో పాటు భవిష్యత్తు బొగ్గు ఉత్పత్తి సామర్థం, ఆర్థిక ప్రయోజనాలు, పర్మినెంట్ మరియు బెట్స్‌పింగ్ కార్మికుల ఉపాధి అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.కొత్త బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కితే సంస్థ దీర్ఘకాలిక ఉత్పత్తి సామర్థం పెరగడంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రతకు, భవిష్యత్తులో కొత్త ఉపాధి అవకాశాల కల్పనకు మరింత భరోసా లభిస్తుందని తెలిపింది. సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సింగరేణి యాజమాన్యం ఇప్పటి నుంచే పటిష్టమైన కార్యాచరణ రూపొందించి, వేలంలో సమర్థవంతంగా పాల్గొనాలని కోరారు. కోయగూడెం-3, శ్రావణపల్లి బొగ్గు బ్లాకులు సింగరేణి సంస్థకే దక్కేలా అన్ని విధాలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థ ప్రయోజనాలు, పర్మినెంట్ బెట్స్‌పింగ్ కార్మికుల ఉద్యోగ భద్రత, భవిష్యత్తు తరాల ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ వేలాన్ని యాజమాన్యం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని, రెండు బొగ్గు బ్లాకులను సింగరేణిసొంతంచేసుకునేలా కృషి చేయాలని కోరారు.

ప్రపంచ నూతన దిశానిర్దేశానికి భారత్ సమ్మిట్ వేదిక....

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి...

సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవా ర్త



రాష్ట్ర ప్రభుత్వంఆధ్వర్యంలో హైటెక్స్‌లో, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి భారత్ సమ్మిట్, 2026 కార్యక్రమానికి సత్తుపల్లిశాసనసభ్యురాలు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మట్టా రాగమయిహాజరయ్యారు.ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, శాంతి, మానవ హక్కులు, అంతర్జాతీయ సహకారం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు ఈ సమ్మిట్ ఒక గొప్ప అంతర్జాతీయ వేదికగా నిలుస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు. ఈ సమావేశానికిసుమారు 70 దేశాల నుంచి 1,000 మంది ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సదస్సులో ప్రపంచ దేశాల రాజకీయ నాయకులు, మేధావులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని నూతన ప్రపంచ నిర్మాణానికి అవసరమైన ఆలోచనలు, విధానాలపై తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.ముఖ్యంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, వాతావరణ మార్పులు, కృత్రిమ మేధస్సు (ఏ వన్), యువతకు అవకాశాలు, మహిళా సాధికారత, అంతర్జాతీయ శాంతి, గ్లోబల్ సౌత్ దేశాల మధ్య సహకారం వంటి అంశాలపై జరుగుతున్న చర్చలు భవిష్యత్ ప్రపంచానికి ఎంతో దోహదపడతాయని డాక్టర్ మట్టా రాగమయి అభిప్రాయపడ్డారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌నుఅంతర్జాతీయ స్థాయి రాజకీయ, సామాజిక, ఆర్థిక చర్చలకు కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇలాంటి ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.ప్రపంచ దేశాల ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ప్రజాస్వామ్య, ప్రగతిశీల ఆలోచనలతో సమానత్వం, శాంతి, అభివృద్ధి దిశగా నూతన ప్రపంచ నిర్మాణానికి భారత్ సమ్మిట్ మార్గదర్శకంగా నిలుస్తుందని ఆమె ఆకాంక్షించారు.

ఇదిరా జీవిత బీమాపై అవగాహన సమావేశం

పెనుబల్లి నవంబర్ 14 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోని ప్రతి కుటుంబ యజమానికి జీవిత బీమా వర్తించేలా ఈనెల 19న ప్రారంభించనున్న ఇందిరా జీవిత బీమా పథకం గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి వర్తించేలా గ్రామాల్లో తీసుకోవాల్సిన కార్యక్రమాలపై ఎంపీడీవో వీరాస్వామి శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మీటింగ్ హాల్ నందు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి 50 కుటుంబాలకు ఒకరిని బాధ్యులుగా నియమిస్తున్నామని వారి ద్వారా ప్రతి కుటుంబాన్ని సందర్శించి వారు కోరిన విధంగా కుటుంబంలోని ఒకరికి ఐదు లక్షల జీవిత బీమా పథకాన్ని వారికి వర్తించేలా గ్రామపంచాయతీ పాలకవర్గాలు బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈనెల 19న ప్రారంభం కానున్న పథకం ను అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి అందేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు సర్పంచ్లు పాల్గొన్నారు



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై సమీక్ష సమావేశం.

... హాజరైన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు...



సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవా ర్త

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో నూతనంగాప్రవేశపెడుతున్నఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా సత్తుపల్లి మండల ప్రత్యేక అధికారి చందన్ అధ్యక్షతన గ్రామ సర్పంచులు పంచాయతీకార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయం లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి చందన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పథకానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు వెల్లడించారు.కుటుంబ యజమాని వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించబడుతుంది. బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ నెల 19వ తేదీ నుండి గ్రామ పంచాయతీ కార్యాలయాలు సంబంధిత హ్యాబిటేషన్లలోదరఖాస్తులు స్వీకరించబడతాయి.దరఖాస్తుదారులు ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలి.గ్రామ పంచాయతీలలో కౌంటర్ల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేయబడతాయి.ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునేలాసమన్వయంతో పనిచేయాలనిసూచించారు. దరఖాస్తుల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ నాగేశ్వరరావు, మండల పంచాయతీ అధికారిజోష్న దేవి, గ్రామ పంచాయతీల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు..

.. సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త



భారతదేశ తొలి ప్రధాని, స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ 137 వ జయంతి వేడుకలు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఏం సూర్ లో శనివారం జిల్లా పార్టీ కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు హాజరై వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో వేంసూరు సర్పంచ్ ఫక్రుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ వంట్లా కృష్ణార్జునరావు, సర్పంచ్ రంగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహారావు, మండలమహిళాఅధ్యక్షురాలు పిల్లి వెంకటరమణ, లిఫ్ట్ చైర్మన్ ఇబ్రహీం, ఏఎంసీ డైరెక్టర్, ఇబ్రహీం అక్బర్, లాజర్ కిసాన్ సెల్ కార్యదర్శి పుల్లారావు, జగన్మోహన్ రెడ్డి ,వేంసూరు వార్డు నెంబర్లు మాజీ వార్డు నెంబర్లు చెన్నారావు పుల్లారెడ్డి సాంబారు కృష్ణ చల్లా భాస్కర్ రెడ్డి, కేశవరెడ్డి, నక్కా శ్యామ్, మాజీ ఎంపీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా దాచి ఉంచిన అల్లివేర్లు స్వాధీనం

అటవీ ఉత్పత్తులను తరలించే స్మగ్లర్లకు చెక్ పెట్టిన ఫారెస్ట్ అధికారులు

సుమారు 25 లక్షలు విలువచేసే అల్లివేర్లు స్వాధీనం



దుమ్ముగూడెం: ప్రభాతవార్త (నవంబర్ 14)

చత్తీస్గడ్ రాష్ట్రంలో వాగులు, వంకలు వద్ద సహజ సిద్ధంగా దొరికే అడవి సంపద అల్లివేర్లను కొంతమంది స్మగ్లర్లు అక్రమంగా తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు ఈ క్రమంలో దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు కాటాయిగూడెం గ్రామాల మధ్య ఒక షాపింగ్ కాంప్లెక్స్ లో రెండు షట్టర్లలో అక్రమంగా దాచి ఉంచిన అల్లివేర్లను ఫారెస్ట్ అధికారులు శనివారం దాడి చేసి పట్టుకున్నారు అల్లివేర్లు దాచి ఉంచారు అనే సమాచారంతో భద్రాచలం ఎఫ్ డి ఓ ఆదేశాలతో దుమ్ముగూడెం అటవీ రేంజ్ అధికారి కమల తమ సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో సుమారు 200 బస్తాల అల్లివేర్లు ను స్వాధీనపరుచుకున్నారు స్వాధీన పరుచుకున్న వేర్ల బస్తాలను సీజ్ చేశారు వాటి విలువ ఇక్కడ పది లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు స్మగ్లర్లు ఈ వేర్లను వేరే ప్రాంతాలకు తరలించి అమ్ముకుంటే 25 లక్షల రూపాయల వరకు సొమ్ము చేసుకుంటారని సమాచారం చత్తీస్గడ్ అటవీ ప్రాంతంలో దొరికే ఈ అల్లివేర్ల స్మగ్లింగ్ వ్యవహారం కొంతకాలంగా గుప్పు చప్పుడు కాకుండా జరుగుతోందని సమాచారం ఈ అల్లివేర్లను ఔషధం లో వినియోగిస్తారని అందుకే ఆ వేర్లకు అంత డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది

కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి .. కనీస వేతనాలు, బోనస్, సౌకర్యాలు కల్పించాలి .. సోదా ఓబీ కంపెనీ యాజమాన్యానికి కార్మిక సంఘాల ఐక్యవేదిక హెచ్చరిక



రుద్రంపూర్, నవంబర్ 14 ప్రభాతవార్త:

కనీస వేతనాలు, సెలవులు, బోనస్, ఇతర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్న సోదా ఓబీ కంపెనీ కార్మికులపై యాజమాన్యం కక్ష సాధింపు, బెదిరింపు చర్యలకు పాల్పడటం సరికాదని అఖిలపక్ష సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మండిపడ్డారు. ఐదు రోజులుగా ఆందోళన చేస్తున్న కార్మికులకు మద్దతుగా శేషగిరి భవన్‌లో జేఏసీ కన్వీనర్ మార్షల్ శ్రీను అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను చర్చల ద్వారా పరిష్కరించాలని, యాజమాన్యం తన కార్మిక వ్యతిరేక వైఖరిని మార్చుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం, కేంద్ర కార్మిక శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని చట్టబద్ధ వేతనాలు, సౌకర్యాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే సింగరేణిలోని ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికులతో కలిసి ప్రత్యక్ష ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్, సీఐటీయూ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, టీయూసీఐ తదితర కార్మిక సంఘాల నాయకులు గట్టయ్య, వీరస్వామి, ఆల్బర్ట్, జెట్టి మోహన్, ప్రవీణ్, బ్రహ్మచారి, కట్ట నాగయ్య, గడిపల్లి కృష్ణప్రసాద్, జే. సీతారామయ్య, ఎన్. సంజీవ్, రావి రాంబాబు, ఎస్కే యాకూబ్ షావలి, బావిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు అందరూ బాధ్యత వహించాలి ..

ములకలపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త)

: బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, సమానత్వం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ అన్నారు. యూపీఎస్ పాఠశాలలో శనివారం బాలల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో పిల్లల భాగస్వామ్యం కీలకమని, గ్రామసభల్లో వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బాలల హక్కులు, విద్య, బాలల రక్షణ, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, వారి చదువులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బిట్టా వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, తిరుపతమ్మ, కరుణకుమారి, రాములమ్మ, వరలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యులకు ప్రశంసలు



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:

సమయస్ఫూర్తి, వైద్యుల సమన్వయంతో పక్షవాతం (స్ట్రోక్) బారిన పడిన ఓ మహిళకు ప్రభుత్వ వైద్యులు ప్రాణం పోశారు. మణుగూరు ఏరియా ఆసుపత్రి వైద్యులు రోగిలో పక్షవాతం లక్షణాలను సకాలంలో గుర్తించి, ప్రాథమిక చికిత్స అనంతరం వెంటనే భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు అత్యవసరంగా సీటీ స్కాన్ చేసి, స్ట్రోక్ వచ్చిన కీలకమైన 4.5 గంటల గోల్డెన్ అవర్‌లోనే ప్రాణరక్షక టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ అందించారు. బయట రూ. 45 వేల ఖరీదు చేసే ఈ ఇంజెక్షన్‌ను ఉచితంగా ఇవ్వడంతో పాటు, సకాలంలో వైద్యం అందడంతో రోగి అవయవాల కదలిక శక్తి (లింబ్ పవర్) 0/5 నుండి 4+/5 కు మెరుగుపడి పూర్తిగా కోలుకుంది .సకాలంలో స్పందించి రోగి ప్రాణాలు కాపాడిన మణుగూరు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రామకృష్ణ, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సాయి కుమార్, భద్రాచలం ఫిజిషియన్ డాక్టర్ తేజస్వి గద్దె మరియు వైద్య సిబ్బందిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. మణుగూరు, భద్రాచలం ప్రభుత్వాసుపత్రి వైద్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

బాల భారతి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం



తల్లాడ నవంబర్ 14 ప్రభాత వార్త

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలభారతి విద్యాలయంలో కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ ముందుగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 35 రాష్ట్రాలకు సంబంధించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీ, చిత్రలేఖన ప్రదర్శన (ఆర్ట్ గ్యాలరీ) చూపురులను ఆకట్టుకుంది.ఫ్యాన్సీ డ్రెస్ పోటీలో పిల్లలు వివిధ పాత్రలు మరియు సంప్రదాయాలను ప్రతిబింబించే వేషధారణలతో అలరించారు. చిత్రలేఖన ప్రదర్శనలో విద్యార్థులు రంగుల ద్వారా తమ భావనలను అద్భుతంగా వ్యక్తపరిచారు. ఆటల కార్యక్రమాల్లో జట్టు స్ఫూర్తి, క్రీడా స్ఫూర్తి, ఆనందం వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోటగిరి రాధా , కోటగిరి శ్రావణి , ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు ,ఇన్చార్జి మేకల శ్రీనివాస్ రావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

భద్రాచలం నుంచి శబరిమల కు పాదయా త్ర అయ్యప్ప స్వామి నామస్మరణతో యాత్రకు శ్రీకారం



సారపాక ,ప్రభాతవార్త:

సారపాక గ్రామానికి చెందిన సతీష్ అనే యువకుడు భద్రాచలం పుణ్యక్షేత్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి సన్నిధి నుంచి అయ్యప్ప స్వామి ఆశీస్సులతో శబరిమల యాత్రను పాదయాత్రగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి నామస్మరణతో భక్తిశ్రద్ధల మధ్య తన యాత్రకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శబరిమల యాత్రలో తన ప్రతి అడుగు అయ్యప్ప స్వామికి అంకితమని, యాత్రలో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్ని మైళ్ల దూరం ప్రయాణించాల్సి వచ్చినా అయ్యప్ప నామస్మరణే తనకు కొండంత ధైర్యాన్ని, బలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. తన యాత్రకు సహకరించి, అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తన పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.తన తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. స్నేహితులు క్షేమంగా వెళ్లి లాభంగా రావాలని కోరారు.



ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:

భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి మండలం నందు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని పలు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నాయి. విద్యార్థులు జాతీయ నాయకులు, మహానీయుల వేషదారణలో ఆకర్షణంగా నిలిచారు. పలు పాఠశాలలో సాంస్క్ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పలు పాఠశాలలో జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. మండలం లోని మండ్రాజుపల్లి పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు తొర్తి గురవయ్య ఆధ్వర్యంలో కార్యక్రమంను నిర్వహించారు. గురుకుల పాఠశాలలో పిన్ని పాల్ విజయకుమారి ఆధ్వర్యంలో కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:



రైతులు పండించిన ధాన్యం ను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేలకొండపల్లి మండల కార్యదర్శి పాల్తియా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్తియా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఎల్నీనో ప్రభావంతో పంటలు సరిగా పంట లేక నరకయాతన అనుభవిస్తున్న రైతుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి ఆయన అన్నారు. ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లు సిండికేట్గా ఏర్పడి ఇస్తారాజ్యంగా వరి ధాన్యం ధరలు తగ్గిస్తున్నారని ఆయన చెప్పారు. రైతుల వద్ద ధాన్యం ఉన్నప్పుడే కొనుగోలు చేయకుండా ఆలస్యం చేసి ఆ తరువాత కొనుగోలు చేస్తే రైతులకు ప్రయోజనం ఉండదని ఆయన చెప్పారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంను ఆసరాగా చేసుకుని మిల్లర్లు అందరూ కలిసి సిండికేట్ అయి ధరలను భారీగా తగ్గిస్తున్నారని ఆయన ఆరోపించారు. రోజుకు వంద రూపాయలు చొప్పున ధర తగ్గిపోతూ రైతులకు కోలుకోలేని విధంగా తీవ్ర నష్టం జరుగుతోందని అని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను వ్యాపారులు అందరూ తప్పనిసరిగా ప్రభుత్వం రేటుకే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిబందులను ఉల్లంఘించి తక్కువ ధరకు కొనుగోలు చేసే వ్యాపారాలను, మిల్లర్ల పై ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర అదనంగా బోనస్ కలిపి పూర్తి మొత్తాన్ని వ్యాపారస్తులు, మిల్లర్లు చెల్లించాలని ఆయన కోరారు.

బాలలకు ఉజ్వల భవిష్యత్తును అందిద్దాం

కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

: బాలల హక్కులను కాపాడటంతో పాటు వారి బంగారు భవితకు పాటుపడాలని ఎంపీ ఓ వీ ఎస్ శాస్త్రి, సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ప్రధానోపాధ్యాయురాలు ఎం.రత్న కిరణ్ పిలుపు నిచ్చారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకొని రామకృష్ణాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి ప్రజా ప్రతినిధులు బాలల సభ నిర్వహించారు.

డిసెంబర్ 9 నాటికి వెలుగుమట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ముఖ్యమంత్రి చేతులమీదుగా కాలనీ ప్రారంభోత్సవం

మోళిక వసతుల పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం

లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదని స్పష్టీకరణ

వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలి

వెలుగుమట్ల లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి



ఖమ్మం కలెక్టరేట్ నవంబర్ 14: (ప్రభాతవార్త)

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 15 వ డివిజన్ వెలుగుమట్ల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు, మౌళిక వసతుల కల్పన పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వచ్చే డిసెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రివర్యుల చేతులమీదుగా వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో, అప్పటికల్లా కాలనీలోని ఇళ్ల నిర్మాణాలన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క పని కూడా మిగిలి ఉండకూడదని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.

కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కాలనీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా, వారికి రావాల్సిన బిల్లులన్నింటినీ ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అన్ని హంగులు, ఆహ్లాదకరమైన వాతావరణంతో వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీ రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ కాలనీగా రూపుదిద్దుకోవాలని మంత్రి అన్నారు.

పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తయ్యేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



సుజాతనగర్‌లో విమానాశ్రయానికి గ్రీన్‌సిగ్నల్!

667 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు స్థల ఎంపిక

ఏఏఐ అధ్యయనంలో అనుకూలమని తేల్చిన ప్రాంతం

భూసేకరణ, తదుపరి దశ పనులకు త్వరలో కసరత్తు

కొత్తగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల విమానాశ్రయ కల సాకారమయ్యే దిశగా కీలక ముందడుగు పడింది. సుజాతనగర్ మండల పరిధిలో 667 ఎకరాల స్థలాన్ని విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఎంపిక చేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి కేంద్ర విమానయాన శాఖ నుంచి సానుకూల సంకేతాలు రావడంతో జిల్లాలో ఆశలు చిగురించాయి.

జిల్లాలోని ఆరు ప్రాంతాల్లో భూమి లభ్యత, వాతావరణం, వరద పరిస్థితులపై అధ్యయనం చేసిన ఏఏఐ బృందం సుజాతనగర్ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీతో పాటు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పలుమార్లు ప్రతిపాదనలు, సంప్రదింపులు చేపట్టారు. ఎంపికైన స్థలం ప్రధాన రహదారికి 3.4 కిలోమీటర్లు, కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు 5.7 కిలోమీటర్లు, భద్రాచలానికి 35.4 కిలోమీటర్ల దూరంలో ఉంది. విమానాశ్రయం ఏర్పాటైతే జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి, పర్యాటకం, ఉపాధి అవకాశాలకు ఊతం లభించనుంది. తదుపరి దశలో భూసేకరణ, ఇతర అనుమతుల ప్రక్రియపై ప్రభుత్వాలు దృష్టి సారించనున్నాయి.

ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తి పారదర్శకంగా చేపట్టాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్.

చౌక ధరల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన పౌరసరఫరాల అధికారి.



ఖమ్మం కలెక్టరేట్ నవంబర్ 14: (ప్రభాతవార్త)

జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తి పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. శనివారం పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి1 జీసీసీ చౌక ధరల దుకాణం షాప్ నెంబర్ 2231016 ను పౌర సరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, తనిఖీల్లో భాగంగా రికార్డుల ప్రకారం ఉండాల్సిన నిల్వలతో పోలిస్తే, దుకాణంలో ఏకంగా 67.42 క్వింటాళ్ల స్టాకు తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. తక్షణ చర్యగా దుకాణంలో మిగిలి ఉన్న 3.00 క్వింటాళ్ల నిల్వను స్వాధీనం చేసుకుని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమీప రేషన్ డీలర్‌కు అప్పగించామన్నారు. సదరు చౌక ధరల దుకాణ డీలర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత జీసీసీ మేనేజర్‌కు సిఫారసు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన సరుకులు పూర్తిస్థాయిలో అందేలా జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్లందరి కీ, రేషన్ కార్డుదారులకు ఇకే.వై.సీ (ఈకే. వై. సీ) ప్రక్రియ, మరణించిన యూనిట్ల తొలగింపుపై అత్యంత ప్రాధాన్యతతో కూడిన సూచనలు జారీ చేశారన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో మొత్తం 13,37,262 రేషన్ యూనిట్లు ఉండగా, ఇప్పటివరకు 84.27!! యూనిట్లకు మాత్రమే ఇ కే.వై.సీ ప్రక్రియ పూర్తయినట్లు, రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులందరూ ఇంకనూ ఇ కే.వై.సీ చేయించుకోని యెడల, వెంటనే తమ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని కార్డుదారులకు సూచించారు. అలాగే రేషన్ డీలర్లు తమ పరిధిలోని ఇ కే. వై.సీ పెండింగ్‌లో ఉన్న కార్డుదారులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి సమాచారం అందించి త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. దీనితో పాటు రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించినట్లయితే, అట్టి మరణించిన యూనిట్లను వెంటనే రేషన్ కార్డుల నుండి తొలగించవలసిందిగా తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరేలా ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియలన్నీ పూర్తి చేయడానికి రేషన్ కార్డుదారులందరూ సహకరించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి విజ్ఞప్తి చేశారు.



ఆధునిక భారత నిర్మాణ శిల్పి జవహర్ లాల్ నెహ్రూ

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం నవంబర్ 14 ప్రభాతవార్త:

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులుగా,ఆధునిక భారత నిర్మాణ శిల్పి అని , నెహ్రూ కి పిల్లలు అంటే అమితమైన ప్రేమ అని అందుకే ఆయన పుట్టిన రోజు బాలల దినోత్సవంగా జరుపు కొంటామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. సంజీవరెడ్డి భవనం కాంగ్రెస్ కార్యాలయంలో చాచా నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మ గాంధీ త్యాగం పోరాటం పిలుపుతో నెహ్రూ స్వాతంత్ర్య ఉద్య మంలో అడుగుపెట్టినారని, దేశ విముక్తి కొరకు ఎన్నో ఏల్లుజైలు జీవితం గడిపారని,కులమతాలకు,అతీతంగా అందరికి సమాన హక్కులు ఉండాల ని తద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని,ఆధునిక భారత నిర్మాణం కోసం దేశం అభివృద్ధి చెందాలంటే విద్యా, సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయాలనే ధృడ సంకల్పంతో సైన్స్ మరియు టెక్నాలజీ ఎంతో అవసరమని నేడు ప్రఖ్యాతి గాంచిన ఐ ఐ టి వంటి విద్యాసంస్థలకు పునాది వేశారని,రైతుల సంక్షేమం, దేశ ప్రగతి కోసం భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించారని వాటిని ఆధునిక భారత దేవాలయాలుగా అభివర్ణించారు. అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, మొక్క శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,ఆసిఫ్ అలీ, గ్రంధి ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

చిన్నారి వైష్ణవి ప్రాణాలకు ఆపన్నహస్తం అందించండి

గుండెలో రంధ్రం.. హార్ట్ సర్జరీకి రూ 5 లక్షలు అవసరం

వైద్య ఖర్చులు భరించలేక దాతల సాయం కోసం తల్లిదండ్రుల ఎదురుచూపు



జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 14:.

పసిప్రాయంలోనే గుండె సంబంధిత వ్యాధితో చిన్నారి వైష్ణవి ప్రాణాలతో పోరాడుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలానికి చెందిన గోలి ప్రవీణ్, అఖిల దంపతుల నెలన్నర వయసున్న కుమార్తె వైష్ణవికి గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. చిన్నారికి అత్యవసరంగా హార్ట్ సర్జరీ చేయాల్సి ఉంటుందని, ఇందుకు సుమారు రూ 5 లక్షలు ఖర్చవుతాయని ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు ఇంతటి భారీ వైద్య ఖర్చులను భరించలేక తీవ్ర ఆవేదన చెందుతున్నారు. చిన్నారి చికిత్సకు రోజుకు సుమారు రూ18 వేల వరకు ఖర్చవుతుండటంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కన్నబిడ్డను కాపాడుకోవాలనే తపన ఉన్నా, చేతిలో డబ్బులు లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో దాతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు మానవతా దృక్పథంతో స్పందించి చిన్నారి వైష్ణవి చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం చేసి పసిపాప ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని కన్నీటి పర్యంతమవుతూ విజ్ఞప్తి చేస్తున్నారు. సహాయం అందించదలచిన వారు ఫోన్‌పే నంబర్ 9346034734, పేరు నందిని మెరుగు ద్వారా ఆర్థిక సహాయం చేయవచ్చని తెలిపారు.

అయ్యప్ప నామస్మరణతో మారుమోగుతున్న ఏన్కూరు పల్లెలు!

మండల దీక్షలో 800 మందికి పైగా అయ్యప్ప స్వాములు.
. గ్రామగ్రామాన ప్రత్యేక పూజలు..
మిని పడిపూజలతో ఆధ్యాత్మిక సందడి.

ఏన్కూరు,నవంబర్ 14, ప్రభాతవార్త:

కార్తీక మాసం సందర్భంగా ఏన్కూరు మండలంలోని పలు గ్రామాలు అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మారు మోగుతున్నాయి.గ్రామగ్రామాన అయ్యప్ప మాలధారులతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.నల్లని వస్త్రధారణలో..ఓం స్వామియే శరణం అయ్యప్ప అనే నామస్మరణతో భక్తులు మండల దీక్షను భక్తిశ్రద్ధలతో ఆచరిస్తున్నారు.శివునికి ప్రీ తిపాత్రమైన కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి మాలధారణ చేసి 41 రోజులపాటు కఠిన నియమ నిష్ఠలతో దీక్ష చే పట్టడం జన్మజన్మల పుణ్యఫలంగా భక్తులు భావిస్తున్నారు.శరీరాన్ని..మనసును అదుపులో ఉంచుకొని క్రమ శిక్షణ తో కూడిన జీవితాన్ని గడుపుతూ సన్మార్గంలో పయనించేందుకు అయ్యప్ప మండల దీక్ష దోహదపడుతుందని భ క్తుల విశ్వాసం.ఈ నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది భక్తులు అయ్యప్ప మా లధారణ చేసి స్వామివారి సేవలో నిమగ్నమయ్యారు.

తెల్లవారుజామునే ప్రత్యేక పూజలు :మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు ఆయా గ్రామాల్లోని దేవాలయాల వద్ద శ్రీ విఘ్నేశ్వర స్వామి..శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి..శ్రీ అయ్యప్ప స్వామి ప్రత్యేక పీఠాలను ఏర్పాటు చేసుకొని నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు.ప్రతి రోజూ తెల్లవారు జామునే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం బ్రహ్మ ముహూర్తంలో చ న్నీటి స్నానం ఆచరిస్తున్నారు.నల్లని వస్త్రాలు ధరించి..నుదుటన చందనం..విభూది..కుంకుమ ధరించి సూర్యోద యానికి ముందే ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.గురుస్వాముల నేతృత్వంలో నిర్వహించే ఈ పూజా కార్యక్రమాలు :గణపతి పూజ..శ్రీ గణపతి అష్టోత్తరంతో ప్రారంభమై శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి..శ్రీ అయ్యప్ప స్వామి అష్టోత్తరాల తో కొనసాగుతున్నాయి.అనంతరం భక్తులందరూ కలిసి అయ్యప్ప స్వామి శరణుఘోష చేస్తూ పూజలను భక్తి పార వశ్యంతో



ముగిస్తున్నారు.

ఇళ్లలో మిని పడిపూజలతో భక్తిభావం :కేవలం ఆలయాలకే పరిమితం కాకుండా మాలధారణ చేసిన భక్తులు తమ ఇళ్లలోనూ మిని పడిపూజలను వైభవం గా నిర్వహిస్తున్నారు.అరటి బోదెలు..ఇతర అలంకరణ సామగ్రితో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి విఘ్నేశ్వర స్వామి..సుబ్రహ్మణ్యేశ్వర స్వామి..అయ్యప్ప స్వామి గోపురాలను అందముగా తీర్చిదిద్దుతున్నారు.ముఖ్యంగా అ య్యప్ప స్వామి పూజలో విశిష్టమైన 18 మెట్లను ఏర్పాటు చేసి వివిధ రకాల పుష్పాలతో అలంకరిస్తున్నారు.విద్యు త్ దీపాల కాంతులతో మండపాలను దేదీప్యమానంగా తీర్చిదిద్దుతున్నారు.ఈ చిరు పడిపూజల సందర్భంగా అ య్యప్ప భక్తులు భజనలు..భక్తి గీతాలు..శరణుఘోషలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్నారు.

కుటుం బ సభ్యులు, బంధుమిత్రులు సైతం ఈ పూజల్లో పాల్గొంటూ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ప్రార్థిస్తున్నారు.800 మందికి పైగా అయ్యప్ప స్వాములు :మండలంలోని తూతక్క లింగన్నపేట..తిమ్మారావుపేట..కేసుపల్లి..రేపల్లెవాడ..జన్నారం..నూకలపాడ ు..హిమాంన గర్..పెద్దిని కృష్ణయ్య బంజర..ఏన్కూరు తదితర గ్రామాల్లోని ఆలయాల వద్ద అయ్యప్ప స్వాముల కోసం ప్రత్యేక పీ ఠాలు..మండపాలు ఏర్పాటు చేశారు.ఈ గ్రామాల్లో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో సుమారు 800 మందికి పై గా అయ్యప్ప మాలధారులు పాల్గొంటున్నట్లు తెలుస్తోంది.దీంతో ఏన్కూరు మండలంలోని పల్లెలన్నీ అయ్యప్ప నా మస్మరణతో భక్తిమయంగా మారాయి.దీక్ష చేపట్టిన స్వాములకు అన్నదానం :మండల దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు మాలధారణ చేయలేని ఇతర



భక్తులు సైతం తమవంతు సహకారం అందిస్తున్నారు.కార్తీక మాసం సందర్భంగా పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను విరివిగా నిర్వహిస్తున్నారు.అ య్యప్ప స్వాములకు భిక్ష..అల్పాహారం అందిస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు.భక్తులకు అన్నదానం చేయడ ము ద్వారా స్వామివారి సేవలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని పలువురు భక్తులు పేర్కొంటున్నారు.

కఠిన నియమాలతో ఆధ్యాత్మిక జీవనం :అయ్యప్ప మండల దీక్షలో భాగంగా..రోజుకు ఒకసారి భిక్ష స్వీకరించడం..అవసరాన్ని బట్టి అల్పాహారం తీసుకోవ డం..చన్నీటి స్నానాలు ఆచరించడం..కటిక నేలపై నిద్రించడం వంటి నియమాలను భక్తులు పాటిస్తున్నారు.

కోపతా పాలకు దూరంగా ఉంటూ..సాత్విక ఆహారం తీసుకుంటూ..నిత్యం భగవన్నామ స్మరణలో గడుపు తున్నారు.ప్రతి ఒక్కరినీ "స్వామి"అని సంబోధించడం ద్వారా సమానత్వ భావన..సోదరభావం..వినయం..సేవా దృక్పథాన్ని అల వర్చుకుంటున్నారు.మొత్తంగా అయ్యప్ప దీక్ష కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా మనిషి జీవనశైలిలో క్రమ శిక్షణ..ఆత్మనిగ్రహం..సహనం..భక్తిభావం పెంపొందించే పవిత్ర సాధనగా భక్తులు విశ్వసిస్తున్నారు.కార్తీక మాసంలో ఏన్కూరు మండలంలోని పల్లెలన్నీ అయ్యప్ప స్వాముల భజనలు..పూజలు..అన్నదాన కార్యక్రమాలతో ఆధ్యాత్మి క శోభను సంతరించుకున్నాయి.

లబ్ధిదారుల నిరీక్షణకు ముగింపు లబ్ధిదారుల ఇంట ఆనందం!

ఇందిరమ్మ ఇళ్లు, నూతన పెన్షన్లు, జాబ్ కార్డుల పంపిణీ
అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం:
పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత బాలాజీ

కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త

ఎన్నో సంవత్స రాలుగా నూతన ఇళ్ళ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఎట్టికేలకు వారి నిరీక్షణకు ముగింపు లభించిందని నూతనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారి కుటుంబాల్లో ఆనందోత్స వాలు కనిపించాయని పోలంపల్లి గ్రామ సర్పంచ్ దారావత్ హేమలత బాలాజీ లు అన్నారు.మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, నూతన పెన్షన్లు, ఉపాధి హామీ జాబ్ కార్డులను సర్పంచ్ హేమలత బాలాజీ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఎన్నో సంవత్స రాలుగా సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు మంజూరు పత్రాలు అందడంతో గ్రామంలో ఆనందోత్సా హాలు వెల్లివిరిశాయి.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, సర్పంచ్ హేమలత బాలాజీ కి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ హేమలత బాలాజీ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.ఇందిరమ్మ ఇళ్లు, నూతన పెన్షన్ల కోసం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారందరికీ చేరవేయడంలో గ్రామపంచాయతీ ముందుంటుందని పేర్కొన్నారు.గ్రామంలోని నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు సర్పంచ్ హేమలత బాలాజీ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కృషిపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్ల ఆశలు నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో సంతోషం నెలకొంది. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్, ఉపసర్పంచ్ సర్వన్ నాయక్, కళ్యాణ్, ధోనీ, లావుడియా రమేష్, బానోతు లావణ్య, అజ్మీరా కవిత సంపత్, జబ్బా శివరామ్, చీమల సుజాత, ఈసాం రోజా రాణి, నవీన్ నాయక్, అజ్మీరా సోమ్లా నాయక్, గుగులోత్ కూన, భూక్యా భద్రూ, దారవత్ రాందాస్, అలెం వెంకటేశ్వర్లు, లకవత్ రమేష్, గుగులోత్ లక్ష్మణ్, బానోతు భీముడు, బానోతు గణేష్, అలెం ఏర్రోడు, గూగులోత్ సీతారాం, ధారావత్ మునిరామ్ , మలోత్ భావు సింగ్ రాష్ట్ర ఆదివాసి నాయకులు తాటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్ష

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలి.అధికారులకు మండల ప్రత్యేక అధికారి మహమ్మద్ ముజాహిద్దీన్ ఆదేశం.

ఏన్కూరు,నవంబర్ 14, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మం డల ప్రత్యేక అధికారి మహమ్మద్ ముజాహిద్దీన్ కోరారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని మండల ప్రజా ప రిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ముజాహిద్దీన్ మాట్లాడుతూ..మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 19వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని అమల్లోకి ప్రభుత్వం తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన కుటుంబాలను గుర్తించి..వారి వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా సేకరించాలని సంబంధిత అధికారులకు ఆయ న ఆదేశించారు.కుల..మత..వర్గ భేదాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించాలనే సంక ల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 18 నుంచి 59 సంవత్స రాల వయస్సు కలిగిన కుటుంబ సంపాదన సభ్యుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన సూ చించారు.నమోదులో తప్పులు లేకుండా జాగ్రత్తలు :పథ కం నమోదు ప్రక్రియలో భాగంగా లబ్ధిదారుల ఆధార్ కార్డు..మొబైల్ నంబర్..కుటుంబ సభ్యుల పూర్తి వివరా లు..నామినీ పేరు..నామినీతో ఉన్న సంబంధం..నామినీ ఆధార్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయా లని స్పష్టం చేశారు.వివరాల నమోదులో చిన్నపాటి పొరపాట్లు కూడా లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.కుటుంబ పెద్ద తమ కుటుంబానికి చెందిన ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులను నామినీలుగా ప్రతిపాదించుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఒకరి కంటే ఎక్కువ మం ది నామినీలు ఉన్నట్లయితే..వారికి కేటాయిం చాల్సిన వాటాలను కూడా నమోదు చేసుకోవచ్చని వివరిం చారు. గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలి :ఈ నెల 18వ తేదీన మండలంలోని అన్ని గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిం చి..ప్రజలకు పథ కంపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, సంబం ధిత శాఖల అధికారులు,సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి కుటుంబం వివరాలు నమో దు అయ్యేలా చర్యలు తీసుకో వాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ బీమా భద్రత పథకం ప్రతి అర్హ కుటుంబానికి చేరినప్పుడే ప్రభుత్వ సంక్షేమ లక్ష్యం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు.ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిం చాలని సూచించారు.ప్రజలు కూడా నమోదు ప్రక్రి యలో అధికారులకు సహకరిస్తూ సరైన వివరాలు అందిం చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండ ల తహసిల్దార్ సత్యనారాయణ,మండల పంచాయతీ అధికారి(ఎంపీ ఓ) ఖాదర్ మియా,అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీ సర్ శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ వ్యాపారుల సిండికెట్ దోపిడీకి అడ్డుకట్ట వేయాలి మద్దతు ధరకే కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలి: నున్నా

ఖమ్మం

టౌన్,ప్రభాతవార్త,నవంబర్ 13:

ప్రైవేట్ వ్యాపారులు, మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి ఇష్టారాజ్యంగా వరి ధాన్యం ధరలు తగ్గిస్తూ సాగిస్తున్న దోపిడీకి తక్షణమే అడ్డుకట్ట వేసి, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరకే కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

రైతుల వద్ద ధాన్యం ఉన్నప్పుడే కొనుగోలు చేయకుండా ఆలస్యం చేసి, ఆ తర్వాత కొనుగోలు చేస్తే రైతులకు కలిగే ప్రయోజనం ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతుల దయనీయ పరిస్థితిని ప్రభుత్వం తక్షణమే గమనించాలని, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం వల్ల పండించిన ధాన్యం మార్కెట్‌కు వస్తున్నప్పటికీ రైతులకు మద్దతు ధర దక్కే అవకాశం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొదట్లో ప్రైవేట్ వ్యాపారులు కొంత ఎక్కువ ధర పెట్టి కొనుగోలు చేసినప్పటికీ, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడాన్ని ఆసరాగా చేసుకుని మిల్లర్లు అందరూ కలిసి సిండికేట్ అయి ధరలను భారీగా తగ్గించేశారని నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు.

రెండు రోజుల క్రితం క్వింటాకు రూ. 3,500 ఉన్న ధాన్యం ధర ప్రస్తుతం రూ. 2,600 లకు పడిపోయిందని, రోజురోజుకూ వంద రూపాయల చొప్పున ధర తగ్గిపోతూ రైతులకు కోలుకోలేని విధంగా తీవ్ర నష్టం జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం, కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు జరగకపోవడం వల్ల ప్రైవేట్ వ్యాపారుల చేతిలో చిక్కి రైతు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను వ్యాపారులు ఏమాత్రం చెల్లించడం లేదని, ఇష్టారాజ్యంగా ధాన్యాన్ని తక్కువ ధరకు కొంటూ రైతులను నిలువునా ముంచుతున్నారని మండిపడ్డారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ. 2,481 లకు అదనంగా రూ. 500 బోనస్ కలిపి పూర్తి మొత్తాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో చాలా తక్కువ ధర చెల్లిస్తున్నారని పేర్కొంటూ, ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను కేవలం సన్న రకాలకే కాకుండా అన్ని రకాల ధాన్యానికి వర్తింపజేయాలని కోరారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధరతో కొనుగోళ్లు చేపట్టాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు ఏమాత్రం తగ్గకుండా చెల్లించాలని స్పష్టం చేశారు. కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదని, కష్టాల్లో ఉన్న రైతులకు అండగా నిలుస్తూ మద్దతు ధర కంటే ఎక్కువ ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని వ్యాపారులు, మిల్లర్లను ఆయన కోరారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరిచే వ్యాపారులు, మిల్లర్లపై ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులు కూడా అధైర్యపడకుండా తమ ధాన్యాన్ని కనీస మద్దతు ధర లేదా అంతకంటే ఎక్కువ చెల్లించే వ్యాపారులకు మాత్రమే విక్రయించాలని నున్నా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

పగిడిపల్లి సర్వయ్య కుటుంబాన్ని పరామర్శిం చిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రజా ఉద్యమ గాయకుడు పగిడిపల్లి సర్వయ్య ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా సర్వయ్య కుటుంబాన్ని పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్స య్యశనివారం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. ప్రజా యుద్ధ నౌక గద్దర్ పండితాపురం సభలో పాటలు పాడుతుండగా వాటికి ఆకర్షితుడై ప్రజా ఉద్యమాల వైపు అడుగులు వేసిన వ్యక్తి సర్వయ్య అని గుర్తుచేశారు.పెద్దగా చదువుకోకపోయినా ఏ పాటనైనా ఒక్కసారి వింటే వెంటనే గుర్తుపెట్టుకొని



పాడగలిగే అద్భుతమైన ప్రతిభ ఆయన సొంతమని అన్నారు.అందుకే కామేపల్లి మండలంలో మరో గద్దర్‌గా ప్రజలు ఆయనను అభిమానించేవారని తెలిపారు.పార్టీ సమావేశాలు, ప్రజా ఉద్యమాల్లో తన గాత్రంతో ప్రజలను చైతన్యపరిచి, ఎన్నో విప్లవ గీతాలను ఆలపించారని కొనియాడా రు.పాటను ప్రజా చైతన్యానికి, పోరాటాలకు ఆయుధంగా మలిచిన గొప్ప ప్రజా కళాకారుడు సర్వయ్య అని అన్నారు. ఆయన మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. దోపిడీ, పీడన, అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం సర్వయ్య నమ్మిన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్, డివిజన్ కార్యదర్శి టీ. ఝాన్సీ, కారేపల్లి-కామేపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్.వి. రాకేష్, నాయకులు పగిడిపల్లి వీరబాబు, వీరయ్య, సుజాత, రాజేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి వెన్నుముక రైతన్న, ఆ వెన్నుమకనే విరుస్తున్న పాలకులు

రైతు కన్నీళ్లకు కారణం ప్రకృతి ఒక్కటే కాదు..

పాలకుల విధానాలు, మార్కెట్ దోపిడీ కూడా...

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త)

అన్నదాత.. ఎంత గొప్ప బిరుదు. దేశ ప్రజలందరికీ అన్నం పెట్టడానికి ఆరు కాలాలు కష్టపడే రైతన్నకు చివరకు మిగిలేది ఏమిటి? అప్పులు, ఆర్థిక ఇబ్బందులు, ఆందోళనలు, కన్నీళ్లు.. ప్రపంచానికి ఆహారం అందించే రైతు తన కుటుంబానికి కడుపునిండా అన్నం పెట్టుకోలేని దుస్థితి ఎందుకు వచ్చింది? దేశానికి వెన్నుముకగా చెప్పుకునే రైతాంగం నేడు ఎందుకు అప్పుల ఊబిలో కూరుకుపోతోంది? ఇది రైతు వ్యక్తిగత వైఫల్యం కాదు. ఇది వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన పాలకుల విధానాల ఫలితం. విత్తనం వేసేది రైతు.. పంట పండించేది రైతు. దేశానికి ఆహారం అందించేది రైతు. కానీ పంటకు ధర నిర్ణయించేది మాత్రం రైతు కాదు. ఇదే నేటి వ్యవసాయ రంగంలోని విషాదకరమైన వాస్తవం. పంట పండించే రైతుకు గిట్టుబాటు లేదు. దోపిడీ చేసే మార్కెట్‌కు లాభాలకు కొదవలేదు. భారత మార్కెట్‌లో విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు పోటెత్తుతున్నాయి. మరోవైపు మన దేశ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. పంట చేతికొచ్చినప్పుడు ధరలు పడిపోతాయి. పెట్టుబడులు పెట్టినప్పుడు ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు ఆకాశాన్ని తాకుతాయి. రైతు పంట పండించి మార్కెట్‌కు తీసుకెళ్తే ధర నిర్ణయించే అధికారం అతని చేతిలో ఉండదు. దళారులు, వ్యాపారులు, కార్పొరేట్ సంస్థలు మార్కెట్‌ను శాసిస్తున్నాయి. రైతు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదు. మధ్యవర్తులు, మార్కెట్ దోపిడీదారులు మాత్రం కోట్ల రూపాయల లాభాలు గడిస్తున్నారు. రైతు చెమట చుక్కలతో పంటలు పండుతుంటే. మార్కెట్ దోపిడీదారుల ఇళ్లలో సంపదలు పెరుగుతున్నాయి. రైతు కుటుంబాలు అప్పుల పాలవుతుంటే వ్యాపార సామ్రాజ్యాలు విస్తరిస్తున్నాయి. ఎరువుల పేరుతో దోపిడీ. పురుగుమందుల పేరుతో నిలువు దోపిడీ. విత్తనం నుంచి పంట చేతికొచ్చే వరకు రైతు అడుగడుగునా దోపిడీకి గురవుతున్నాడు. నాణ్యత లేని విత్తనాలు, అధిక ధరలకు ఎరువులు, పురుగుమందుల పేరుతో జరుగుతున్న మోసాలు రైతు పెట్టుబడిని మింగేస్తున్నాయి. నకిలీ మందులు, కల్తీ ఉత్పత్తులు పంటలను నాశనం చేస్తున్నాయి. అప్పు చేసి సాగు చేసిన రైతుకు



చివరకు నష్టాలే మిగులుతున్నాయి. ప్రభుత్వాలు రైతుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంలో విఫలమవుతున్నాయి. దోపిడీ చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఫలితంగా రైతు తన పొలంలోనే పరాయివాడిగా మారుతున్నాడు.రైతుకు అప్పు.. కార్పొరేట్లకు రాయితీలు!రైతు పంట పెట్టుబడి కోసం బ్యాంకు గుమ్మం తొక్కితే ఎన్నో నిబంధనలు, హామీలు, పత్రాలు అడుగుతారు. అప్పు తీర్చలేకపోతే నోటీసులు పంపుతారు. కానీ వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకున్న పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల విషయంలో పాలకుల వైఖరి భిన్నంగా ఉంటోంది. రైతు రుణమాఫీ కోసం పోరాడాలి. పెట్టుబడిదారులకు మాత్రం రాయితీలు, ప్రోత్సాహకాలు, ప్యాకేజీలు ఇది ఎలాంటి న్యాయం...? దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొండంత అండగా నిలుస్తున్నాయి. రైతు సంక్షేమం కంటే కార్పొరేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయనే విమర్శలు బలపడుతున్నాయి.దేశం కోసం... ధర్మం కోసం... నినాదాలు ఎవరి కోసం..?దేశం కోసం, ధర్మం కోసం, అభివృద్ధి కోసం నినాదాలు చేసే పాలకులు ఒకసారి ఆలోచించాలి. దేశానికి అన్నం పెట్టే రైతు బతుకు బాగుపడుతోందా..? కష్టపడి పనిచేసే కార్మికుడికి న్యాయమైన వేతనం దక్కుతోందా..? పేదలకు విద్య, వైద్యం అందుబాటులో ఉన్నాయా? యువతకు ఉపాధి లభిస్తోందా? దేశ సంపదను సృష్టించేది శ్రమజీవులు. భూమిని నమ్ముకుని పంట పండించేది రైతులు. పరిశ్రమల్లో ఉత్పత్తి చేసేది కార్మికులు. కానీ దేశ సంపదలో అధిక భాగం కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోంది. ఈ అసమానతలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, పేదలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.రైతు రాజ్యం... ప్రజారాజ్యం కోసం పోరాటమే మార్గంరైతుకు గిట్టుబాటు ధర హక్కుగా రావాలి. ప్రతి పంటకు సమగ్ర ఉత్పత్తి వ్యయం ఆధారంగా లాభదాయకమైన ధర కల్పించాలి. పంటలన్నింటికీ సమర్థవంతమైన ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థ ఉండాలి. రైతుల అప్పుల నుంచి విముక్తి కల్పించాలి. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరసమైన ధరలకు అందించాలి. వ్యవసాయాన్ని కార్పొరేట్ దోపిడీ నుంచి కాపాడాలి. వ్యవసాయాన్ని లాభదాయకమైన రంగంగా మార్చాలి. భూమిని నమ్ముకుని బతుకుతున్న కౌలు రైతులకు, చిన్న, సన్నకారు రైతులకు సామాజిక భద్రత కల్పించాలి. రైతు కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం అందించాలి. ఇవన్నీ దయాదాక్షిణ్యాలతో వచ్చే సాయాలు కావు. రైతాంగం పోరాడి సాధించుకోవాల్సిన హక్కులు..నల్లగొండ గడ్డపై మరో రైతాంగ పోరాట శంఖారావం!వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన నల్లగొండ గడ్డ మరో చారిత్రాత్మక రైతాంగ సమరానికి సిద్ధమవుతోంది. అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరగనున్నాయి. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ సంక్షోభం, మార్కెట్ దోపిడీ, రైతు వ్యతిరేక విధానాలపై ఈ మహాసభలు చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం చేయనున్నాయి. నవంబర్ 15న లక్షలాది మంది రైతులతో జరిగే మహా బహిరంగ సభ దేశ రైతాంగ ఐక్యతకు ప్రతీక కావాలి. రైతు హక్కుల కోసం నల్లగొండ గడ్డపై గర్జించాలి.అన్నదాతకు అండగా నిలబడదాం...రైతు బతికితేనే దేశం బతుకుతుంది. రైతు బాగుంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బాగుంటుంది. రైతు కన్నీళ్లు తుడవని అభివృద్ధి నిజమైన అభివృద్ధి కాదు. రైతు కష్టానికి గౌరవం. రైతు పంటకు గిట్టుబాటు ధర. రైతు కుటుంబానికి భద్రత. ఇవే మన లక్ష్యాలు కావాలి. నవంబర్ 15న నల్లగొండకు తరలిరండి. అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి. హక్కుల కోసం నల్లగొండలో గర్జించండి.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త)



శనివారం మండల పరిషత్ కార్యాలయం వైరా నందు మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఈనెల 19 తేదీ నుండి మొదలు కాబోతున్నందున. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇట్టి కార్యక్రమం పై నియమ నిబంధనలు పాటించి సర్పంచి మరియు పంచాయతీ కార్యదర్శిల ద్వారా మండలంలోని 22 గ్రామపంచాయతీలప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విధివిధా నాలు తెలియపరచడం చేయాలని కోరారు. ఇట్టి అవగాహన సదస్సు కు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ ఉపేంద్రయ్య , సర్పంచు లు, పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలా పథకాల మంజూరు పత్రాల పంపిణి



కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, జాబుకార్డులు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి సింగరేణి మండలంలోని గ్రామపంచాయతీలలో పండుగలా సాగింది. ప్రతిగ్రామపంచాయతీలో లబ్ధిదారుల కుటుంబాలతో నిండిపోయి కళకళలాడాయి. సింగరేణి మండలంలో 919 మంది పించన్లకోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు 835 మందిని అర్హులుగా గుర్తించి ప్రతిపాధనలు పంపారు వారిలో 791 మందికి పింఛన్లు మంజూరైనాయి. ఇంత పెద్దమొత్తంలో పింఛనుమంజూరు కావటంతో గ్రామాలలోఅనందోత్సవాలు వెలివిరుస్తున్నాయి. ఐటీడీఏ ద్వారా మండలానికి 390 ఇందిరమ్మ ఇండ్లుమంజూరు కాగావాటిలో349 మందిని అర్హులను గుర్తించి వారికి మంజూరు ఉత్తర్వులు అందజేశారు. నూతనంగా 2856 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయటంతో వారిప్రభుత్వ పథకాలను పొందటానికి వీలు కల్గింది. భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో పథకాల పంపిణి కార్యక్రమాన్ని సర్పంచ్ బానోత్ హిరాలాల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో బానోత్ పద్మ, తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలనుఅందజేశారు. పోలంపల్లిలో సర్పంచ్ దారావత్ హేమలతా బాలాజీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాన్నినిర్వహించి గ్రామస్తుల మన్ననలను అందుకున్నారు. గాదెపాడులో సర్పంచ్ లసంఘం అధ్యక్షులుభూక్య రంజిత్ తనదైన శైలీలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తోడ్పాడుతో అధిక శాతంపథకాలను రప్పించి గ్రామస్తుల మన్ననలను అందుకున్నారు. మాణిక్యారంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ భూక్య పద్మావాచ్యాతో కలిసి సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు పథకాలమంజూరు పత్రాలను అందజేశారు. పేరుపల్లిలో సర్పంచ్ బానోత్ పద్మవీరభద్రం ఆధ్వర్యంలో పథకాల పంపిణిని పెద్ద ఎత్తున నిర్వహించారు.

బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కారేపల్లి లో గల బ్రిలియంట్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సెల్ఫ్ గవర్నమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ బాధ్యతలను చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని రేవంతిక ఒకరోజు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించి, పాఠశాల



బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరావు మాట్లాడుతూ... పిల్లలంటే ఎంతో ఇష్టపడే భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు.పిల్లల హక్కులను కాపాడుతూ, వారికి స్వేచ్ఛను అందిస్తూ, వారి శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రేవంతిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం

అర్హులైన వారికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ ప్రీమియం మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది కామేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ పి.అజయ్ కుమార్, ఎంపీడీవో డి.సోంలాల్

కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించడం జరుగుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ పి.అజయ్ కుమార్, ఎంపీడీవో ధరావత్ సోంలాల్ అన్నారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై మండల స్థాయిలో శనివారం మండల స్థాయి అధికారులు,సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.ఈ పథకం అమలు పై ప్రజల్లో అవగాహన కల్పించి అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించాలని కోరారు.పథకం అమలు విధానం,గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, కుటుంబాల గుర్తింపు, వివరాల నమోదు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ నెల 19 నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు .18 నుంచి 60 సంవత్సరా ల వయస్సు గల అర్హులైన వ్యక్తులకు ఈ పథకం ద్వారా జీవిత బీమా రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.ప్రతి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి కుటుంబాన్ని గుర్తించి, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకం ప్రయోజనం అందేలా గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించా రు.గ్రామాల్లోని ఏ ఒక్క అర్హత కలిగిన కుటుంబం ఈ పథకం ప్రయోజనాన్ని కోల్పోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రూ. 5 లక్షల జీవిత బీమా కుటుంబానికి కొండంత అండ అన్నారు.సాధారణం గా పేద, మధ్యతరగతి కుటుంబాల్లో కుటుంబ పెద్ద లేదా కుటుంబానికి ప్రధానంగా ఆదాయం సమకూర్చే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతుం దని కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, అప్పుల చెల్లింపులు, ఇతర అత్యవసర అవసరాలు భారంగా మారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ముఖ్యంగా రోజువారీ కూలీ పనులు చేసుకునే వారు, వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాల్లో పనిచేసే వారు, కుటుంబానికి



ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వ్యక్తులు మరణించినప్పు డు ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవడం చాలా కష్టమవుతుందని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా బీమా పొందిన అర్హుడైన వ్యక్తి మరణించిన సందర్భంలో ప్రభుత్వ మార్గదర్శకాలు, బీమా నిబంధనల ప్రకారం వారి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా పరిహారం అందుతుందని ఈ ఆర్థిక సహాయం వల్ల కుటుంబ సభ్యులు తక్షణ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడంతో పాటు పిల్లల విద్య, కుటుంబ పోషణ, ఇతర ముఖ్యమైన అవసరాలను కొంతవరకు కొనసాగించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.సహజ మరణం, ప్రమాద మరణాలకు బీమా రక్ష ణగా నిలుస్తుంది అన్నారు. ఈ పథకంలో సహజ మరణం, ప్రమాద మరణం సందర్భాల్లో కూడా బీమా రక్షణ కల్పించే అంశాన్ని అధికారులు వివరించారు. అనుకోని ప్రమాదాలు లేదా ఇతర కారణాలతో కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం పూర్తిగా ఆర్థిక సంక్షోభంలో పడిపోకుండా బీమా పరిహారం ఒక భరోసాగా నిలుస్తుందని బీమా పరిహారం చెల్లింపు ప్రభుత్వ మార్గదర్శకాలు, సంబంధిత బీమా నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు.ప్రీమియం భారం ప్రభుత్వానిదే అన్నారు. ప్రజలకు ఉచిత బీమా రక్ష ణ అన్నారు.ఈ పథకం లోని బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.లబ్ధిదారులు తమ జేబు నుంచి ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సి న అవసరం లేకుండా జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భద్రత కల్పిస్తోందని వారు అన్నారు.కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదించే వ్యక్తులు ఉన్నప్పుడు, పథకం నిబంధనల ప్రకారం బీమా పొందే వ్యక్తిని గుర్తించి నమోదు చేయడం జరుగుతుందని అలాగే బీమా పొందే వ్యక్తి కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ వివరాలను కూడా సక్రమంగా నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.రేషన్ కార్డు, ఆధార్ ఆధారంగా కుటుంబాల గుర్తింపు ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని కుటుంబాలకు ఈ పథకాన్ని చేరువ చేసే దిశగా రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించి నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హులైన వ్యక్తుల ఆధార్ వివరాలు, రేషన్ కార్డు వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలను జాగ్రత్తగా సేకరించాలని సూచించారు.వివరాల నమోదులో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలని, అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో విస్తృత అవగాహన కల్పించాలని ఈ పథకం విజయవంతంగా అమలయ్యేందుకు గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ అధికారులు, ఇందిరమ్మ కమిటీలు, గ్రామస్థాయి సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు పథకం ప్రయోజనాలను వివరించి, అర్హులైన కుటుంబాలందరికీ సమాచారం అందించాలని, నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించా లని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించే తుది మార్గదర్శకాలు, విధివిధానాల ప్రకారం ప్రతి 50 కుటుంబాలు ఒక యూనిట్ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సామాజిక భద్రతలో మరో ముందడుగు అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కేవలం ఒక బీమా పథకం మాత్రమే కాదని, కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఆదుకునే గొప్ప సామాజిక భద్రతా చర్య అని అధికారులు పేర్కొన్నారు.ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం అండగా నిలవాలనే సంకల్పానికి ఈ పథకం నిదర్శనమని, ముఖ్యంగా పేద, బలహీన వర్గాల కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ప్రతి అర్హ కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నమోదు సమయంలో అధికారులకు అవసరమైన వివరాలు అందించి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి, ఏపీఎం మాదాసు వెంకట రామారావు, స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, మండల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్లెలమడుగులో తాగునీటి సమస్యకు పరిష్కారం పాత పైప్‌లైన్ స్థానంలో నూతన పైప్‌లైన్ ఏర్పాటు

సర్పంచ్ మచ్చా నరసింహారావు ఆధ్వర్యంలో పనులు



అశ్వాపురం,ప్రభాతవార్త, నవంబర్ 14:

గ్రామ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా మల్లెలమడుగు గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది.గ్రామ పంచాయతీ పరిధిలోని బొడ్డుపల్లి సత్యం సందులో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు చేపట్టారు.సుమారు 35 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పాత పైప్‌లైన్ కాలక్రమేణా మరమ్మతులకు గురికావడంతో తరచూ ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ మచ్చ నరసింహారావు ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు.బొడ్డుపల్లి సత్యం సందులోని సోమవారపు బాబు ఇంటి వద్ద నుంచి శ్రీరామోజు సురేష్ ఇంటి వరకు నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు చేపట్టారు. పాత పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్‌లైన్ వేయడం ద్వారా స్థానిక ప్రజలకు తాగునీటి సరఫరా సమస్యలు తగ్గనున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామపంచాయతీ వర్గాలు పేర్కొన్నాయి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాడిద మహేష్, పాలకవర్గ సభ్యులు కడమంచి పూజిత,కోడి వెంకన్న, దండి రాములు,కొమరం శ్రీను,పిట్ట ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి కె. జ్యోతి రెడ్డి,గ్రామ పెద్దలు ఆవుల రవి,తూము వీర రాఘవులు,బేతం రామకృష్ణ,బచ్చు వెంకటరమణ,చెంచల రాము,వడ్డం నరసింహారావు,సామకురి వెంకన్న,బారాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు.



అశ్వాపురం,ప్రభాతవార్త, నవంబర్ 14:

కళ్యాణపురం గ్రామంలో శనివారం యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లకావత్ రామారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలే దేశ భవిష్యత్తని,ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య,ఆరోగ్యం,రక్షణతో పాటు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్నారులు భయం లేని వాతావరణంలో పెరిగి, తమ కలలను సాకారం చేసుకునేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాల కార్మికత్వం, బాల్యవివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు అందరూ బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చల్లా రాజేష్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాలు, యువత, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. బడికి వెళ్లాల్సిన ప్రతి చిన్నారి పాఠశాలలోనే ఉండాలని,ఏ ఒక్కరూ బాల్యాన్ని కోల్పోకూడదని పేర్కొన్నారు.ప్రతి చిన్నారి హక్కులను గౌరవిస్తూ,వారి భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు డి.మోనిక, సర్పంచ్ లకావత్ రామారావు, ఉపసర్పంచ్ చల్లా రాజేష్, పంచాయతీ కార్యదర్శి శ్రావ్యవార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు.భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి, స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్ అతిథులుగా హాజరై బాలల దినోత్సవ



వేడుకల విశిష్టతను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నియంత్రణ, బాలల హక్కుల పరిరక్షణకై సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు. కాగా జాతీయ నాయకులు, మహానీయుల వేషధారణ లో బాలికలు ఆకర్షణంగా నిలిచారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించా రు.ఆటా,పాటలతో సందడి చేశారు.విజేతలకు పాఠశాల హెచ్ఎం రఘునాథ్, మ్యాట్రిన్ స్వర్ణలత, ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు.ఈ వేడుకల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు.

చదువుతో పాటు సామాజిక స్పృహ అవసరం ..
లక్ష్యంతో ముందుకు సాగాలి.
. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి ..
ప్రశ్నించే తత్వంతోనే సమాజ మార్పు సాధ్యం .
. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా



కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా శనివారం ప్రగతి మైదాన్‌లో భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో 14 ఏళ్లలోపు విద్యార్థులకు



నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోని మంచి చెడులను గమనిస్తూ, అన్యాయాలను ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ నిర్దిష్ట లక్ష్యంతో క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఓటములను విజయానికి మెట్లుగా మలుచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అకాడమీ సభ్యులు సాయి నిరంజన్, నర్సిరెడ్డి, నరేందర్, రమేష్, కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, చోటు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలోనూ ఫీజు రాయితీ అభినందనీయం :
విద్యావేత్త రవికాంత్



తల్లాడ నవంబర్ 14 ప్రభాతవార్త

విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందిం చడం తో పాటు ప్రతిభావంతులను ప్రోత్సహిం చేందుకు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం చేపడుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్యక్రమం అభినందనీయమని విద్యావేత్త రవికాంత్ అన్నారు. విద్యార్థులకు లభిస్తున్న ఇలాంటి అవకా శా లను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్ యాలను సాధించాలని సూచించారు. యూనివర్సల్ విద్యాలయంలో శనివారం గత విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుంచి పదో తరగతివరకు మొదటి ర్యాంకులు సాధించిన వి ద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిర్వహిం చారు. ఆయా తరగతుల్లో ప్రథమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు చెల్లించిన ఫీజులో 50 శాతం తిరిగి అందజేశారు. ప్రభుత్వం కూడా చేయలేని విధంగా యూనివర్సల్ విద్యాలయం యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల కోసం కష్టపడి పనీ చేసి పాఠశాలను అభివృద్ధి చెయ్యటానికి కృషి చేసిన రోహిణి, సిరి, నాగమణి లను యాజమాన్యం సన్మానిచ్చారు.ఈ కార్యక్ర మంలో కరస్పాండెంట్ టి.కే ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా,పి ఇ టి నాగి,ఉపాధ్యాయులు యాకుబ్, రవి,మనీషా, బీజాన్, రాము, ప్రమీల, రమేష్, రోహిణి, సిరి, నాగమణి, జాన్ పాషా, రమ్య, హేమ, లావణ్య, సమత, అరుణ, రమ, ఝాన్సీ, కృష్ణవేణి, గీత,కుమారి పాల్గొన్నారు.

సీతారామ టన్నెల్ పనులను అడ్డుకున్న గిరిజన రైతులు పరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేపట్టాలని డిమాండ్



జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబరు 14:

మండలంలోని పాపకొల్లు అటవీ ప్రాంతంలో భోజ్యాతండా సమీపంలో జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ పనులను గిరిజన రైతులు శనివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. సీతారామ ప్రాజెక్టు 8వ ప్యాకేజీలో భాగంగా భోజ్యాతండా సమీపంలో రెండు కిలోమీటర్ల మేర టన్నెల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.80 కోట్లు కేటాయించింది. పనుల్లో భాగంగా కాలువలో నిల్వ ఉన్న నీటిని మోటార్ల ద్వారా బయటకు పంపిస్తుండగా, భీమ్లాతండాకు చెందిన గిరిజన పోడు రైతులు అడ్డుకున్నారు. టన్నెల్ నిర్మాణంతో తమకు చెందిన 12 ఎకరాల పోడు భూమి కోల్పోయామని, పరిహారం చెల్లించిన తర్వాతే పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గతంలోనే పరిహారం మంజూరు చేసిందని డీఈ చంద్రశేఖర్ వివరించినా రైతులు వినలేదు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ పరిహారం అందిన తర్వాతే పనులు చేపట్టాలని రైతులు స్పష్టం చేశారు. పనులకు ఆటంకం కలగకుండా రక్షణ కల్పించాలని కోరుతూ ఇరిగేషన్ ఏఈ విశ్వతేజ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం..
విదేశీ శక్తుల కుట్రలను తిప్పికొడదాం:
బండి విజయభాస్కర్



కొత్తగూడెంటౌన్ , ప్రభాతవార్త:

నవంబర్ 14:సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్‌లో జరిగిన మేధావులతో సంగోష్ఠి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్‌పై జరుగుతున్న ఉద్యమాల వెనుక ఉన్న అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బండి విజయభాస్కర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్‌పై జరుగుతున్న ఉద్యమాల వెనుక జార్జ్ సోరోస్, ప్రోగైసివ్ అలయన్స్, ఎలాన్ మస్క్ వంటి వారి పరోక్ష ప్రమేయం ఉందని ఆరోపించారు. విదేశీ నిధులు, ప్రోత్సాహంతో భారతదేశంలో అస్థిరత సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలో ప్రవేశపెట్టే ప్రయత్నాలను ప్రధాని నరేంద్ర మోదీ అడ్డుకున్నారని, దేశ రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడలేదని అన్నారు. అలాగే అమెరికా అభ్యంతరాలను పట్టించుకోకుండా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం దేశ ప్రయోజనాల కోసమేనని పేర్కొన్నారు. విదేశీ శక్తుల కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత జాతీయవాదులపై ఉందని, ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలను వివరించడంతో పాటు ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చిన్నారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి
చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలి..
వన్‌టౌన్ సీఐ సముద్రాల జితేందర్
చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నారులకు క్రికెట్ పోటీలు..
ప్రత్యేక చొరవ చూపిన నిరంజన్

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 14:



చిన్నారులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ సముద్రాల జితేందర్ అన్నారు. బాల్యంలోనే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని ఆయన సూచించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రికెట్



అసోసియేషన్ (తీరీదీదితి) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీ (తీరీదితి) నిర్వాహకులు పంతంగి సాయి నిరంజన్ ప్రత్యేక చొరవతో కొత్తగూడెం ప్రగతి మైదానంలో చిన్నారులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ సముద్రాల జితేందర్ క్రీడాకారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, పోటీలను ప్రోత్సహించారు. చిన్నారుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు నిరంజన్ చేస్తున్న కృషిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మంచి క్రీడాకారులు ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ క్రికెట్ పోటీలు క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపాయి. బాలల దినోత్సవాన్ని క్రీడా వేడుకగా నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

చిత్తారు వారి ఇంట పెళ్లి సందడి



కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :

అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి ఖమ్మం జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మాధవి ల కూతురు చి. ల. సౌ జోషిత గురునాద్ వివాహం ఆదివారం ఉదయం బోనకల్ రోడ్డు లోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో జరగనున్న సందర్భంగా చిత్తారు వారి ఇంట పెళ్లి సందడి నెలకొన్నది.శనివారం రాత్రి ప్రధాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిల భారత మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నపూర్ణ దంపతులు, గొర్రెల పెంపకం దార్ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు దుబ్బాకుల శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొని నవ వధువును ఆక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య బంధువులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయాల వారసులుగా ఎదగాలి

త్రివేణి విద్యార్థులకు గొల్లపూడి వీరేంద్రచౌదరి పిలుపు

ఖమ్మం నవంబర్ 14, ప్రభాత వార్త

త్రివేణి పాఠశాలలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, బాలలే దేశ భవిష్యత్తు అని, వారి సృజనాత్మకతను, ప్రతిభను ప్రోత్సహిస్తూ మంచి విద్యా విలువలు, క్రమశిక్షణతో కూడిన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పిల్లల పట్ల నెహ్రూకు ఉన్న



ప్రేమాభిమానాలు, బాలల అభ్యున్నతిపై ఆయనకున్న ఆకాంక్షలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.

ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, చాచా నెహ్రూ జీవిత విశేషాలు విజన్ విజయాలను గుర్తు చేస్తూ...బాలల దినోత్సవం విద్యార్థుల్లో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను పెంపొందించే వేడుక అని అన్నారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.

ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వంకాయలపాటి వెంకట రమణ ప్రసాద్ 63వ జయంతి వేడుకలు

ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 14(ప్రభాత వార్త)



స్వర్గీయ వంకాయలపాటి వెంకట రమణ ప్రసాద్ 63వ జయంతి వేడుకల సందర్భంగా గార్డెన్స్‌లో 63 వ జయంతి వేడుకలు రాజా ఆధ్వర్యంలో జిల్లాలో పలు చోట్ల అన్నం సేవ ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమం, గవర్న మెంట్ హాస్పిటల్ నందు రోగులకు పలు రకాల పండ్ల పంపిణీ,మాతా శిశు ఆరోగ్య కేంద్రం, శాంతినికేతన్ మానసిక వికలాంగుల కేంద్రం, అంగన్వాడీ కేంద్రం గోపాల పురం నందు అలాగే చాలా చోట్ల రక్తధానం, అన్నదాన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రమణా జయంతి సందర్భంగా వీవీసీ రాజా ప్రతియేటా చేస్తున్న రక్తదానం, అన్నదాన సేవలను మరియు జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం ప్రశంసనీయమని అభినందించారు.

59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

గాంధీ చౌక్ ప్రభాతవార్త నవంబర్ 14:



జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా తమ జ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అవసరమైన మరమ్మతు పనులను చేపట్టేందుకు తన వంతు సహకారం అందిస్తానని, మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు విజ్ఞానాన్ని అందించడమే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించాలని కోరారు. గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కార్పొరేటర్ పాలకుర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. పద్మజ , గ్రేడ్ । లైబ్రేరియన్ సి. మాల్సూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కే.వి.ఎస్.ఎల్.ఎన్. రాజు పాల్గొన్నారు.

అలాగే గ్రేడ్।।। లైబ్రేరియన్లు బాబు , వెంకటేశ్వర్లు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


ఈ సందర్భంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీలో మంత్రి తుమ్మల

చేయూత పింఛన్లతో పేదలకు ఆత్మగౌరవ జీవితం

రఘునాథపాలెం, ప్రభాతవార్త నవంబర్ 14:

పేదలు తమ పిల్లలు, కోడళ్లపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించాలనే గొప్ప లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేయూత పింఛన్లను అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని



ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో సంక్షేమ రాజ్యాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. రఘునాథపాలెం మండలం మంచుకొండలో నిర్వహించిన చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఆత్మగౌరవంతో జీవించేందుకు చేయూత: కొడుకు, కోడళ్ల వద్ద చేయి చాచకుండా వృద్ధులు, అర్హులైన లబ్ధిదారులు ఆత్మ గౌరవంతో జీవిం చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేయూత పింఛన్లను అంది స్తోందని తెలిపారు.

సీఎం సహకారంతో జిల్లా అభివృద్ధికి బాటలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం జిల్లాలో సాగునీరు, వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధికి బాటలు వేస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

ఖమ్మం న్యాయవాదులకు గర్వకారణం

న్యాయవాదుల ఫెడరేషన్ కార్యదర్శిగా యడ్లపల్లి ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం న్యాయ విభాగం (ప్రభాతవార్త):



రాష్ట్రస్థాయి న్యాయవాదుల ఫెడరేషన్ కార్యదర్శిగా ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యడ్లపల్లి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాలులో శనివారం నిర్వహించిన ఫెడరేషన్ ఎన్నికల్లో ఈ మేరకు ఆయనను ఎన్నుకున్నారు. ఫెడరేషన్ అధ్యక్షుడిగా రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోర్టు బార్ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులతో ఏర్పాటైన ఈ ఫెడరేషన్‌లో రమేష్‌కు కీలక బాధ్యతలు దక్కడం పట్ల ఖమ్మం న్యాయవాద వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ సోమల రాంరెడ్డితో పాటు బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, మువ్వా నాగేశ్వ రరావు, గొల్లపూడి రామారావు, కాళ్లూరి లక్ష్మీ నరసింహారావు, కర్లపూడి శ్రీనివాసరావు, జయంతి హేమంత్ కుమార్ తదితరులు రమేష్‌కు అభినందనలు తెలిపారు. ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతూ రాష్ట్రస్థాయి ఫెడరేషన్ కార్యదర్శిగా ఎన్నిక కావడం ఖమ్మం న్యాయవాదులకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

రౌడీ గ్యాంగ్ పేరుతో పోస్టులు.

ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు..

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన తెల్లపొట్ట మురళి కృష్ణ అనే వ్యక్తి తనకు తానుగా రౌడీ గా చిత్రీకరించుకొని రౌడీ గ్యాంగుల పేరుతో చలామణి అవుతూ, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో భయభ్రాంతులకు గురిచేసే విధంగా పోస్టులు పెడుతూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న వ్యక్తిని ఖమ్మం టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుర్తించి పట్టుకున్నారు.ప్రస్తుతం ఖమ్మం బస్ డిపో ప్రాంతంలో నివాసం ఉంటున్న మురళి కృష్ణ ను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని రౌడీయిజాన్ని ప్రదర్శించడం, ప్రజలను భయపెట్టేలా పోస్టులు చేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరించారు.

సర్వజ్ఞ స్కూల్‌లో అలరించిన బాలల దినోత్సవ వేడుకలు



ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 14 ప్రభాత వార్త:

ఖమ్మం నగరంలోని వి.డి.ఓస్ కాలనీలో గల సర్వజ్ఞ విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ , డైరెక్టర్ కె. నీలిమ మాట్లాడుతూ.. పిల్లలు క్రమశిక్షణతో చదువులో రాణించాలని, దేశ భవిష్యత్తుకు పునాది రాళ్లయిన విద్యార్థులు మంచి విలువలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.